# ఎల్లో సింగం
## YELLOW SINGAM

డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 242 | పేజీలు 12 | వేల 4/- | బుధవారం 20 ఆగష్టు 2025






# నేనూ మార్గదర్శినే

## ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయమూ పేదల కోసమే: సీఎం చంద్రబాబు

- సేవతో తృప్తి... సాయంతో సంతృప్తి
- 250 కుటుంబాల కోసం సమయం కేటాయిస్తా: సీఎం
- అడాప్ట్ ట్రీని కుప్పంలోని బంగారు కుటుంబానికి అందించిన సీఎం
- పేదలకు భరోసా ఇచ్చే ప్రభుత్వం... టీడీపీ మాత్రమే!
- మాటల్లో కాదు... చర్యల్లో కనిపించే సంకల్పం!
- ప్రతి కుటుంబానికి ఆరోగ్య రక్షణగా సంజీవని పథకం!
- తల్లికి వందనం నుండి గ్యాస్ ఉచితం వరకూ - జీవితాన్ని మార్చే సంక్షేమం!
- మార్గదర్శుల చేయూత... బంగారు కుటుంబాల బలంగా మారుతోంది!
- పేదల అభ్యున్నతి కోసం.. పక్కా ప్రణాళికతో పీ4!
- పీ4 అమలు కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

*ప్రజల సంక్షేమమే నాకు పరమార్థం. పేదల కోసం, వారి జీవితాల్లో వెలుగు నింపేందుకు ప్రతి నిర్ణయం తీసుకుంటున్నాను. నన్ను ఎదగనిచ్చింది ఈ సమాజమే. ఇప్పుడు సమాజాన్ని ఎదగనివ్వాలి. పీ4 వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా మార్గదర్శులను బంగారు కుటుంబాలకు అండగా నిలిపే పని మొదలుపెట్టాం. సేవ ఒక మనోవృత్తి మాత్రమే కాదు... అది మానవతా బాధ్యత. ప్రతి బంగారు కుటుంబం అభివృద్ధి బాటలో నడవాలి. మహిళలకు భద్రత, యువతకు ఉద్యోగం, వృద్ధులకు గౌరవం - ఇదే నా పాలన లక్ష్యం. పేదరికం నిర్మూలించడమే నా జీవిత ధ్యేయం. మీరు నాకు భరోసా ఇస్తే... నేను మీకు భవిష్యత్తు ఇస్తాను.*

- సీఎం చంద్రబాబు నాయుడు





# సీపీ రాధాకృష్ణన్‌కు ఎన్డీఏ సంపూర్ణ మద్దతు

## - మంత్రి నారా లోకేష్

**అమరావతి, ఆగష్టు 19(ఎల్లో సింగం):** ఉపరాష్ట్రపతి ఎన్నికల నేపథ్యంలో ఎన్డీఏ కూటమిలో ఎలాంటి ద్వంద్వ భావనలు లేవని, పూర్తి స్పష్టతతో ముందుకు సాగుతోందని విద్యా, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. ఎన్డీఏ కూటమి అనేది ఆప్యాయత, పరస్పర గౌరవం, సంకల్పం అనే మూలసూత్రాలపై నడుస్తోందని ఆయన తెలిపారు. ఒకే మాటపై ఎన్డీఏ కూటమి ఐక్యంగా ఉందని లోకేష్ వెల్లడించారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎన్డీఏ పేరుపెట్టిన సీపీ రాధాకృష్ణన్‌ను ఢిల్లీలో కలిసిన సందర్భంగా ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమికి చెందిన ఎంపీలు, సీనియర్ నాయకులు కూడా పాల్గొన్నారు. ఈ సమావేశానికి సంబంధించిన వీడియోను మంత్రి లోకేష్ తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేశారు. దాంతో పాటు, ఎన్డీఏలో ఐక్యత, పట్టుదల ఎలా ఉందో ప్రజలకు స్పష్టమైన సందేశం పంపించారు.

# విశాఖ ఉక్కు.. ప్రజల హక్కు!

# ప్రైవేటీకరణపై వైసీపీ దుష్ప్రచారం అసత్యం

## - తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్

- రూ.14,000 కోట్లు నిధులతో ప్లాంట్‌కి నూతన ఊపిరి
- ప్రపంచస్థాయి ఉత్పత్తి, లాభాల్లోకి స్టీల్ ప్లాంట్
- వైసీపీ పాలనలో నష్టాల్లోకి ప్లాంట్
- విశాఖ ఉక్కు ఎప్పటికీ పబ్లిక్ సెక్టర్లోనే
- ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు వ్యర్థం
- ప్లాంట్ లాభాల దిశగా, కుంభకోణాలపై విచారణ తథ్యం



# జైలు యాత్రలతో చరిత్ర సృష్టిస్తున్న జగన్

- ఓదార్పు యాత్రల తర్వాత... ఇప్పుడు పరామర్శ యాత్రల మోజు
- జాతీయ పతాకం ఎగరవేయలేని నేత, జైలు సందర్శనలతో బిజీ!
- వైసీపీ నేతల అవినీతి ప్రయాణం... జగన్ పరామర్శ యాత్ర!
- జైలు యాత్రలే జగన్‌కు మిగిలిన మార్గం
- జంగారెడ్డిగూడెం విషమద్యం మృతుల గురించి మౌనం ఎందుకు?
- జగన్‌కి తాము కాదు.. పరామర్శే అవసరం
- మాజీ మంత్రి నక్కా ఆనందబాబు



## ఎల్లో సింగం ఆధ్వర్యంలో

# మత్తు దూరం... లక్ష్యం దిశగా ప్రయాణం!

## - ప్రజానాడి ద్వారా మానవ సంబంధాల ప్రాధాన్యంపై స్పష్టత


# నేనూ మార్గదర్శినే


## - ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయమూ పేదల కోసమే: సీఎం చంద్రబాబు

- సేవతో తృప్తి... సాయంతో సంతృప్తి
- 250 కుటుంబాల కోసం సమయం కేటాయిస్తా: సీఎం
- అడాప్ట్ ట్రీని కుప్పంలోని బంగారు కుటుంబానికి అందించిన సీఎం
- పేదలకు భరోసా ఇచ్చే ప్రభుత్వం... టీడీపీ మాత్రమే!
- మాటల్లో కాదు... చర్యల్లో కనిపించే సంకల్పం!
- ప్రతి కుటుంబానికి ఆరోగ్య రక్షణగా సంజీవని పథకం!
- తల్లికి వందనం నుండి గ్యాస్ ఉచితం వరకూ - జీవితాన్ని మార్చే సంక్షేమం!
- మార్గదర్శుల చేయూత... బంగారు కుటుంబాల బలంగా మారుతోంది!
- పేదల అభ్యున్నతి కోసం.. పక్కా ప్రణాళికతో పీ4!
- పీ4 అమలు కార్యక్రమంలో సీఎం చంద్రబాబు









**అమరావతి, ఆగస్టు 19(ఎల్లో సింగం):** కూటమి ప్రభుత్వం ప్రతి నిర్ణయమూ పేదలను దృష్టిలో పెట్టుకునే తీసుకుంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ4 కార్యక్రమం అమలును మంగళవారం సీఎం చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించారు. మంగళగిరి సీకే కన్వెన్షన్‌లో జరిగిన కార్యక్రమంలో బంగారు కుటుంబాలు, మార్గదర్శులతో ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ ఏడాది ఉగాది నాడు పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించగా..అప్పటి నుంచి బంగారు కుటుంబాలు, మార్గదర్శుల ఎంపిక ప్రక్రియను ప్రభుత్వం చేపట్టింది. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 13,40,697 బంగారు కుటుంబాలను 1,41,977 మంది మార్గదర్శులు దత్తత తీసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..”పేదరిక నిర్మూలన ఎన్టీఆర్ సిద్దాంతం. సమాజమే దేవాలయం..ప్రజలే దేవుళ్లు అని భావించే సిద్దాంతాన్ని బలంగా నమ్మి పరిపాలన చేస్తున్నాం. అందుకే ప్రతినిత్యం పేదల కోసమే ఆలోచన చేస్తున్నాం. పేదల అభ్యున్నతికే నిర్ణయాలు తీసుకుంటున్నాం. ఆర్థిక సంస్కరణలతో సంపద వచ్చింది. ఇప్పుడు సమాజంలో అసమానతలు తగ్గించాల్సిన అవసరం ఉంది. అందుకే పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించాం. రాష్ట్ర వ్యాప్తంగా 1.69 కోట్ల కుటుంబాలు ఉన్నాయి.. సాయం కోరే పేద కుటుంబాలు 21 లక్షలు ఉన్నాయి. మార్గదర్శుల ఎంపికలో ఎలాంటి బలవంతం లేకుండా.. పూర్తి స్వచ్ఛంధంగానే ఈ కార్యక్రమాన్ని చేపడతున్నాం. సేవ చేయడానికి ఒక్కొక్కరు ఒక్కో మార్గాన్ని ఎంచుకుంటారు. ఇటీవలే ఓ అజ్ఞాత భక్తుడు తాను స్థాపించిన కంపెనీ ద్వారా వచ్చిన సంపాదన నుంచి రూ. 140 కోట్ల విలువైన 121 కేజీల బంగారాన్ని తిరుమల వెంకన్నకు ఇచ్చారు. ఇంత భారీ ఎత్తున విరాళం ఇచ్చినా.. తన పేరు బయటకు తీసుకురావద్దని కోరారు. ఇలా కొంత మంది తమకు తోచిన రీతిలో సేవ కార్యక్రమాలు చేస్తూ ఉంటారు. ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా.. రాని తృప్తి, సంతృప్తి పేదలకు సేవ చేసినా.. సాయం చేసినా కలుగుతుంది.

### చెప్పడమే కాదు... చేసి చూపిస్తున్నాను...

“నేను కూడా మార్గదర్శినే. కుప్పం నియోజకవర్గానికి చెందిన 250 కుటుంబాలను దత్తత తీసుకున్నాను. సీఎంగా, పార్టీ అధ్యక్షుడిగా ఎంత బిజీగా ఉన్నా... దత్తత తీసుకున్న కుటుంబాలకు సమయం కేటాయిస్తా. మార్గదర్శులు ఇచ్చే చేయూతను బంగారు కుటుంబాలు అందిపుచ్చుకోవాలి.. అభివృద్ధి చెందాలి.. సద్వినియోగం చేసుకోవాలి. అలాగే సమాజం ఇచ్చిన సహకారంతో ఎదిగిన వారు సమాజానికి తిరిగివ్వాలని మార్గదర్శులు కూడా ఆలోచించాలి. మార్గదర్శులు డబ్బులిచ్చి సాయం చేయడంతో సరిపెట్టకుండా... బంగారు కుటుంబాలకు భరోసాగా ఉండాలి. భూమి మీద ఎవరూ శాశ్వతం కాదు. వెళ్లేటప్పుడు ఏం తీసుకెళ్లలేరు. మానవత్వం ఉన్న మనుషులుగా బతకాలి. చనిపోయిన తర్వాత కూడా మనల్ని గుర్తు పెట్టుకునే పనులు చేయాలి. డొక్కా సీతమ్మ అంటే పేదల పెన్నిధి. అన్నదాతగా ఇప్పటికీ ప్రజల్లో గుర్తుండిపోయారు. మంచి కార్యక్రమం చేస్తే చరిత్ర గుర్తు పెట్టుకుంటుంది. అందుకే సమాజం కోసం పని చేయాలని కోరుతున్నాను. పీ4 అమలు విషయంలో ఇకపై ప్రతి రోజూ మానిటరింగ్ ఉంటుంది... మూడు నెలలకోసారి సమీక్ష ఉంటుంది.” అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

### ఆదాయం ఉండాలి... పేదలకు సేవ చేయాలనే తపన ఉండాలి

“పేదలకు సేవ చేయాలన్నా... సంక్షేమం అందించాలన్నా... సంపద సృష్టించాలి. ఆదాయాన్ని తీసుకురావాలి. పేదలకు మేలు చేయాలనే మనస్సు ఉండాలి. అప్పుడే సంక్షేమం అందివ్వగలం. ఏ రాష్ట్రం అమలు చేయని విధంగా పెద్ద ఎత్తన సంక్షేమం అమలు చేస్తున్నాం. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమం అందిస్తున్నాం. సంపదను సృష్టికి కృషి చేస్తున్నాం. సంపద సృష్టించి.. ఆ సంపదను పేదలకు ఇచ్చే ప్రభుత్వం మాది. ఈ నెలలో అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. ప్రతి నెలా ఇచ్చే పెన్షన్లు ఇచ్చాం, అన్నదాత సుఖీభవ డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేశాం.
తల్లికి వందనం పథకాన్ని ఈ నెలలోనే అమలు చేశాం. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికీ తల్లికి వందనం అమలు చేశాం. ఆడబిడ్డలకు ఉచిత ప్రయాణం అందుబాటులోకి తెచ్చాం. ఆడబిడ్డలకు ఆర్థిక స్వాతంత్ర్యం వచ్చేలా చేశాం. ఆడబిడ్డలతో సహా ప్రతి ఒక్కరూ ఏదోక పని చేయాలి...ఉద్యోగం, ఉపాధి పొందాలి. ఉపాధి నిమిత్తం వెళ్లే ఆడబిడ్డలకు స్త్రీ శక్తి పథకం ఎంతో ఉపయోగంగా ఉంటుంది. ధరలు పెరిగాయని మళ్లీ కొందరు కట్టెల పొయ్యి వాడారు. అందుకే మహిళల కోసం ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం. ఇలాంటి ఎన్నో పథకాలు పేదలకు అందించాలంటే దూరదృష్టి కావాలి. అందుకే స్వర్ణాంధ్ర 2047 విజన్ రూపొందించాం. విజన్ 2020 రూపొందిస్తే ఆనాడు అందరూ విమర్శించారు. కానీ ఆనాడు నేను చెప్పిన దానికంటే.. తెలంగాణ, హైదరాబాద్ ఎక్కువగా అభివృద్ధి చెందాయి. ఇప్పుడు విజన్ 2047 రూపొందించాం. 2047 పెద్ద దూరం లేదు 22 ఏళ్లు మాత్రమే ఉంది. ఈ ప్రణాళికలు నిజం కావాలంటే... ప్రభుత్వాల్లో కంటిన్యూటి ఉండాలి. ప్రస్తుతం హెచ్‌సీఎల్ వంటి సంస్థ గన్నవరంలో 5 వేల మందికి ఉపాధి కల్పిస్తోంది. 2019లో ప్రభుత్వం కొనసాగిఉంటే...మరింత మందికి ఉద్యోగాలు ఇచ్చేది..ఉపాధి చూపించేది. అందుకే అభివృద్ధి వైకుంఠపాళి కాకూడదు.” అని చంద్రబాబు చెప్పారు.

### ప్రజారోగ్య పరిరక్షణకు సంజీవని

“ఆరోగ్యం కోసం బెస్ట్ విధానం తీసుకురాబోతున్నాం. బిల్‌గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి ప్రజారోగ్య పరిరక్షణ చేపడతాం. సంజీవని పేరుతో ప్రజారోగ్య పరిరరక్షణ కార్యక్రమాన్ని చేపట్టనున్నాం. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సంజీవని తెస్తున్నాం. ఇప్పటికే కుప్పంలో బిల్‌గేట్స్ ఫౌండేషనుతో డీజీ నెర్వ్ సెంటర్ ఏర్పాటు చేశాం. త్వరలో చిత్తూరు జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తాం. ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అమల్లోకి తెస్తాం. పేద ప్రజల కోసం.. వారి ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది.” అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో విదేశాల్లో ఉన్న వారితో జూమ్ ద్వారా చంద్రబాబు ముఖాముఖి నిర్వహించారు. పేద కుటుంబాలను దత్తత తీసుకునేందుకు పలువురు సౌదీ ఆరేబియాకు చెందిన తెలుగువారు ముందుకు వచ్చాయి. వారితో నిర్వహించిన ముఖాముఖి సందర్భంగా పలువురు బంగారు కుటుంబాలకు చెందిన ప్రతినిధులు భావోద్వేగానికి గురయ్యారు. పీ4 ద్వారా హెచ్‌సీఎల్ కంపెనీలో ఉద్యోగం కల్పించటంతో కృష్ణా జిల్లావాసి పావని భావోద్వేగానికి గురై కంటతడి పెట్టారు. అలాగే కుప్పంలో తాను దత్తత తీసుకున్నదానికి సంకేతంగా అడాప్ట్ ట్రీని బంగారు కుటుంబాలకు ముఖ్యమంత్రి అందించారు. ఈ కార్యక్రమంలో పీ4 ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ కుటుంబరావు, ఎన్నార్టీ ఛైర్మన్ వేమూరి రవి కుమార్, ప్రణాళిక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అమరావతిపై ఏడుపులు ఆపండి

**- మంత్రి నారాయణ**

- **దుష్ప్రచారం ఆపకపోతే ప్రజలు సహించరు**
- **ఇది వర్షపు నీరు, రాజధాని మునిగినదేం కాదు**
- **పశ్చిమ బైపాస్ బ్రిడ్జి వద్ద మట్టివల్లే నీటి నిలయం**
- **వాస్తవాలు తెలుసుకోకుండా ఆరోపణలు చేయొద్దు**
- **అమరావతిలో పనులు వేగంగా జరుగుతున్నాయి**



**అమరావతి, ఆగస్ట్ 19(ఎల్లో సింగం):** రాజధాని అమరావతి మునిగిపోయిందంటూ పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తోన్న వైసీపీ నాయకులపై మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. అమరావతిపై ఏడుపులు ఇకనైనా ఆపాలని వైసీపీ నాయకులకు హితవు పలికారు...అమరావతిలో కొండవీటి వాగు నీటి ప్రవాహానికి ఆటంకం కలగడంతో వరద నీరు నిలిచిపోయిన ప్రాంతాలను మంత్రి నారాయణ పరిశీలించారు...అమరావతి డెవలప్ మెంట్ కార్పొరేషన్ సీఎండీ లక్ష్మీ పార్థసారధి తో కలిసి ఆయా ప్రాంతాల్లో మంత్రి పర్యటించారు. విజయవాడ పశ్చిమ బైపాస్ పై ఈ - 11 రోడ్డు వద్ద కొండవీటి వాగుపై నేషనల్ హైవేస్ అధికారులు ఓ వంతెన నిర్మించారు...ఈ వంతెన నిర్మాణ సమయంలో అక్కడ మట్టిని అలాగే వదిలేయడంతో అక్కడే కొండవీటి వాగు ప్రవాహానికి ఆటంకం ఏర్పడింది. దీంతో వంతెన దిగువ నుంచి నీరు వెళ్లే మార్గం లేక నీరుకొండ పరిసర ప్రాంతాల్లో పొలాల్లో వరద నీరు నిలిచిపోయింది. వాస్తవపరిస్థితిని పరిశీలించేందుకు వెళ్లిన మంత్రి నారాయణ అక్కడికక్కడే అధికారులకు పలు ఆదేశాలు జారీ చేసారు...ప్రొక్లెయిన్ లు ఏర్పాటు చేసి మట్టి తొలగించడంతో పాటు జాతీయ రహదారి పై కూడా స్వల్పంగా గండి కొట్టి నీటి ప్రవాహానికి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. ఆ తర్వాత అక్కడికొచ్చిన మీడియాతో మంత్రి నారాయణ మాట్లడుతూ వైసీపీపై తీవ్రంగా మండిపడ్డారు.

అమరావతిపై ఇకనైనా మీ ఏడుపులు ఆపాలంటూ వైసీపీ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేసారు.లేదంటే ఈసారి ఆ 11 సీట్లు కూడా ప్రజలు మీకివ్వరన్నారు...ఎక్కడైనా నిర్మాణాలు జరిగేటప్పుడు వర్షం వస్తే గుంతల్లోకి నీళ్లు రావా...?గుంతల్లోకి నీరు వస్తె ఐకానిక్ భవనాలు మునిగిపోయినట్లేనా?అని వైసీపీ నాయకులను ప్రశ్నించారు.

అమరావతిపై దుష్ప్రచారం చేస్తే ప్రజలు సహించరని అన్నారు...పశ్చిమ బైపాస్ పై బ్రిడ్జి నిర్మించిన దగ్గర మట్టి అడ్డుగా ఉండటంతో నీరు నిలిచిపోయిందన్న మంత్రి...అది కూడా కేవలం రెండు గ్రామాల పరిధిలో మాత్రమే పొలాల్లో నీరు నిలిచిందన్నారు.మిగతా గ్రామాల్లో వర్షం పడిన కొన్ని గంటల్లోనే నీరు బయటికి వెళ్లిపోయిందన్నారు...ప్రస్తుతం కొండవీటి వాగు ప్రవాహానికి అడ్డుగా ఉన్న మట్టిని వేగంగా తొలగించే పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు మంత్రి..ఎవరెన్ని అనుకున్నా అమరావతి పనులు జరిగిపోతూనే ఉంటాయన్నారు. వచ్చే మార్చి నాటికి అధికారులు,ఉద్యోగుల క్వార్టర్లు కూడా సిద్ధం చేస్తున్నామన్నారు. రాజధాని మునిగిపోయిందని ప్రచారం చేస్తున్న వారు అమరావతికి వచ్చి పరిస్థితి చూడాలని మంత్రి సూచించారు.

# సర్వేపల్లిలో హోరెత్తిన రైతు సంతోషం

**- 900 ట్రాక్టర్లతో రికార్డు ర్యాలీ!**

**- సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**





**సర్వేపల్లి/వెంకటచలం, ఆగష్టు 19(ఎల్లో సింగం):** పీఎం కిసాన్ మరియు అన్నదాత సుఖీభవ పథకాల విజయాన్ని పురస్కరించుకుని, సర్వేపల్లి నియోజకవర్గం సాక్షిగా చరిత్ర సృష్టించింది. వందలాదిగా రోడ్డెక్కిన ట్రాక్టర్లతో, రాష్ట్రవ్యాప్తంగా ఎప్పుడూ లేని విధంగా 900 ట్రాక్టర్లతో జరిగిన భారీ ర్యాలీ రైతు శక్తిని ప్రతిబింబించింది. ఈ విజయోత్సవ ర్యాలీ వెంకటాచలం సమీపంలోని ఇసుక డంపింగ్ యార్డు నుంచి ప్రారంభమై, ఎర్రగుంట టోల్ ప్లాజా వద్ద ఉన్న కమ్యూనిటీ హాల్ వరకు సాగింది. రైతుల ఉత్సాహం, గర్వం, ఐక్యత ఈ కార్యక్రమంలో తేటతెల్లంగా కనిపించాయి. విజయోత్సవాన్ని ముందుండి నడిపించిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నేతృత్వంలో ఈ కార్యక్రమం ఘనవిజయం సాధించింది. నియోజకవర్గం నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన రైతులు, టీడీపీ, జనసేన, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ విజయోత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సంప్రదాయ పంచెకట్టుతో పాల్గొన్న అన్నదాతలు తమ సంబురాన్ని మరింత శోభాయమానంగా మార్చారు. ఈ ర్యాలీ ద్వారా, రైతు సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్లే సంకల్పాన్ని ప్రజలకు తెలియజేయడమే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా రైతులకు స్ఫూర్తినిచ్చే కార్యక్రమంగా ఇది నిలిచింది.

# జైలు యాత్రలతో చరిత్ర సృష్టిస్తున్న జగన్

**- మాజీ మంత్రి నక్కా ఆనందబాబు**

- **ఓదార్పు యాత్రల తర్వాత... ఇప్పుడు పరామర్శ యాత్రల మోజు**
- **జాతీయ పతాకం ఎగరవేయలేని నేత, జైలు సందర్శనలతో బిజీ!**
- **వైసీపీ నేతల అవినీతి ప్రయాణం... జగన్ పరామర్శ యాత్ర!**
- **జైలు యాత్రలే జగన్‌కు మిగిలిన మార్గం**
- **జంగారెడ్డిగూడెం విషమద్యం మృతుల గురించి మౌనం ఎందుకు?**
- **జగన్‌కి తాము కాదు.. పరామర్శే అవసరం**



**మంగళగిరి, ఆగష్టు 19(ఎల్లో సింగం)** అవినీతి, అక్రమ మద్యం వ్యాపారం, హత్యలు, కిడ్నాప్ వంటి కేసులలో అరెస్టయిన వైసీపీ నేతలను జగన్ మోహన్ రెడ్డి పరామర్శించడంపై మాజీ మంత్రి నక్కా ఆనందబాబు తీవ్రంగా విమర్శించారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయాల్లో సాధారణంగా దండయాత్రలు, జైత్రయాత్రలు, విజయ యాత్రలు చూశామని, అయితే జగన్మోహన్ రెడ్డి తన తండ్రి మరణాన్ని అడ్డం పెట్టుకుని 'ఓదార్పు యాత్ర' చేశారని, ఇప్పుడు అధికారం కోల్పోయిన తర్వాత 'జైలు యాత్రలు' మొదలు పెట్టారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున జాతీయ జెండా ఎగురవేయడానికి సమయం కేటాయించలేని జగన్ రెడ్డి తమ పార్టీ నాయకులు జైల్లో ఉంటే ప్రత్యేక విమానాలు, హెలికాప్టర్లు వేసుకుని వెళ్లి పరామర్శిస్తున్నారు. రాబోయే రోజుల్లో రాజమండ్రి జైలు వైసీపీకి ప్రధాన కార్యాలయంగా మారే అవకాశం ఉంది. జగన్మోహన్ రెడ్డికే పరామర్శ యాత్ర అవసరం వస్తుందన్నారు. వైసీపీ నాయకుల ధనదాహానికి నాసిరకం, కల్తీ మద్యం తాగి 30 వేల మంది చనిపోయారు, లక్షలాది మంది దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నారు. జగన్మోహన్ రెడ్డి దశలవారీగా మద్యపాన నిషేధం చేస్తానని హామీ ఇచ్చి, అడ్డగోలుగా ఆదాయాన్ని పెంచుకుని ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించారు. మద్యం కుంభకోణంలో ఉన్న మిధున్ రెడ్డి, ఈవీఎం ధ్వంసం కేసులో ఉన్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, మహిళ హత్య కేసులో ఉన్న నందిగం సురేష్, కిడ్నాప్ కేసులో ఉన్న వల్లభనేని వంశీ, అక్రమ మైనింగ్ కేసులో ఉన్న కాకాని గోవర్ధన్ రెడ్డి వంటి వారిని పరామర్శించారు.

మద్యం పాలసీ రూపకల్పన నుంచి ముడుపుల వసూళ్ల వరకు ఎంపీ మిధున్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. ప్రతి నెలా రూ.5-6 కోట్లు ఆయన ఖాతాలకు చేరాయని ఈ డబ్బులు ఎన్నికల్లో ఖర్చు పెట్టారనడానికి స్పష్టమైన ఆధారాలు ఉన్నాయన్నారు. జగన్మోహన్ రెడ్డి పులివెందుల ఎమ్మెల్యేగా గెలిచినా తమ ప్రాంతానికి రావడం లేదని, ప్రజల సమస్యలపై పోరాడడానికి అసెంబ్లీకి రాకుండా బాయ్ కాట్ చేయడం పిరికిపంద లక్షణమన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి తండ్రి అధికారంలో ఉన్నప్పుడు లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డారని, ఆ కేసుల్లో ఆయన 16 నెలలు జైలులో ఉన్నారు. క్విడ్ ప్రో కో, షెల్ కంపెనీలు వంటి పదాలు ప్రజలకు ఆయన ద్వారానే తెలిశాయని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో తాము జైలు యాత్రలు చేయడం కాదు, నాయకులు తమకు 'పరామర్శ యాత్రలు' పెట్టే పరిస్థితి వస్తుందన్నారు. కల్తీ మద్యం తాగి జంగారెడ్డిగూడెంలో చనిపోయిన 26 మంది కుటుంబాలను జగన్ రెడ్డి పరామర్శించాలని డిమాండ్ చేశారు.

## విశాఖ ఉక్కు.. ప్రజల హక్కు!

# ప్రైవేటీకరణపై వైసీపీ దుష్ప్రచారం అసత్యం

### - తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్

- **రూ.14,000 కోట్లు నిధులతో ప్లాంట్‌కి నూతన ఊపిరి**
- **ప్రపంచస్థాయి ఉత్పత్తి, లాభాల్లోకి స్టీల్ ప్లాంట్**
- **వైసీపీ పాలనలో నష్టాల్లోకి ప్లాంట్**
- **విశాఖ ఉక్కు ఎప్పటికీ పబ్లిక్ సెక్టర్లోనే**
- **ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు వ్యర్థం**
- **ప్లాంట్ లాభాల దిశగా, కుంభకోణాలపై విచారణ తథ్యం**



**మంగళగిరి, ఆగష్టు 19(ఎల్లో సింగం):** విశాఖ ఉక్కు ప్లాంట్ ప్రైవేటీకరణపై దుష్ప్రచారానికి తెరదించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "విశాఖ ఉక్కు ప్లాంట్ ప్రైవేటైజ్ అవుతుందంటూ వైసీపీకి అనుబంధంగా ఉన్న కొంతమంది నాయకులు, కార్మిక సంఘాల నేతలు చేస్తున్న ప్రచారం పూర్తిగా నిరాధారం. ఉక్కు ఆంధ్రలోకమనే నినాదాన్ని నమ్మి పోరాడిన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, విశాఖ ఉక్కు ప్లాంట్ ఎప్పటికీ ప్రైవేటీకరణ కాదు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్టీల్ ప్లాంట్ పరిరక్షణలో కీలకపాత్ర పోషించారు" అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.11,440 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.2,600 కోట్లు సమకూర్చి మొత్తం రూ.14,000 కోట్లకు పైగా నిధులు తెచ్చి ప్లాంట్‌కి ఆర్థిక ఊపిరి ఇచ్చిన విషయాన్ని పేర్కొన్నారు. ఈ నిధులతో ముడిసరుకు, విద్యుత్, నీటి అవసరాలు తీర్చేలా భరోసా కల్పించారని స్పష్టం చేశారు. 1998లో అటల్ బిహారీ వాజ్ పేయి ప్రధాని ఉన్న సమయంలోనూ, విశాఖ ఉక్కు ప్లాంట్ కష్టాల్లో ఉన్నప్పుడు అప్పటి నేతలు కలసి రూ.1,350 కోట్లు తెచ్చి కాపాడిన విషయాన్ని గుర్తు చేశారు. నేడు మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపీ భరత్‌తో పాటు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వ సహకారంతో భారీ నిధులు సమకూర్చినందువల్లే ప్లాంట్ మళ్లీ లాభదాయక దిశగా పయనిస్తోందని వివరించారు. కొందరు కార్మిక సంఘ నేతలు ప్లాంట్ మొత్తం ప్రైవేటీకరణ అవుతుందని సృష్టిస్తున్న అపోహలకు వాస్తవ ఆధారం లేదని స్పష్టం చేశారు. కొంతమంది కాంట్రాక్ట్ వర్క్‌లను మెరుగైన సేవలు అందించేలా ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం జరిగిందని, ఇది కొత్త విషయం కాదని, గతంలో కూడా ఇదే విధానం కొనసాగిందని తెలిపారు. ప్రస్తుతం ప్లాంట్‌లో 15 వేల మందికి పైగా కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని, వారి సహకారంతోనే ఉత్పత్తి కొనసాగుతోందని వివరించారు. ప్లాంట్‌లో మూడు బ్లాస్ట్ ఫర్నేసులు ఉన్నాయి. అందులో రెండు పూర్తిస్థాయి సామర్థ్యంతో నడిస్తేనే బ్రేక్‌ఈవెన్ సాధ్యమవుతుందని, ప్రస్తుతం పూర్తి సామర్థ్యంతో పని చేయడం వల్ల లాభాల్లోకి ప్రవేశిస్తుందని పేర్కొన్నారు. నెలకు రూ.240 కోట్ల జీతభత్యాల భారం ఉన్నప్పటికీ, పూర్తి స్థాయి ఉత్పత్తితోనే నెలకు రూ.100 నుండి రూ.200 కోట్లు లాభాలు సాధ్యమని వివరించారు. ఇక వైసీపీ పాలనలో 2020-25 మధ్యకాలంలో ప్లాంట్ కేవలం 20-30 శాతం సామర్థ్యంతోనే నడిచిందని, ఒక్క బ్లాస్ట్ ఫర్నెస్ మాత్రమే రన్ చేయడం వల్ల నష్టాల్లో కూరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాదు ఆ సమయంలో కొందరు కార్మిక నాయకులు కాంట్రాక్టు ఉద్యోగాల పేరుతో రూ.3 నుండి రూ.8 లక్షల వరకు వసూలు చేసి, వందలాది మంది "బ్రాస్ట్ వర్కర్స్" పేరుతో జీతాలు తీసుకునేలా అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఈ అంశాలపై కఠిన విచారణ తప్పదని స్పష్టం చేశారు. ఇకనైనా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు ఆపాలని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. విశాఖ ఉక్కు ప్లాంట్‌ను పూర్తి స్థాయిలో లాభాల్లోకి తీసుకెళ్లడం కూటమ ప్రభుత్వ లక్ష్యమని, అది ఎప్పటికీ పబ్లిక్ సెక్టార్‌లోనే కొనసాగుతుందని హామీ ఇచ్చారు. నిర్వాసిత కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించే దిశగా చర్యలు కొనసాగుతాయని, 8,000 మంది నిర్వాసితులకు న్యాయం జరిగేలా ఇప్పటికే కేంద్రాన్ని ఒత్తిడి తీసుకొచ్చామని పేర్కొన్నారు. అదేవిధంగా, సోషల్ మీడియా ద్వారా తప్పుడు వార్తలు వ్యాప్తి చెందడం రాష్ట్రానికి ప్రమాదకరమని నేతలు హెచ్చరించారు. "అజ్ఞానం కన్నా తప్పుడు జ్ఞానం ప్రమాదకరం" అని చెబుతూ, ఎవరైనా సమాచారాన్ని పంచే ముందు వాస్తవాలు తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అమరావతి వరద ముంపు, విశాఖ స్టీల్ ప్రైవేటైజేషన్ వంటి దుష్ప్రచారాలు వైసీపీకి అనుబంధమైన వ్యక్తుల వల్లనే జరుగుతున్నాయని, ఇటువంటి ప్రయత్నాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు, యువనేత మంత్రి లోకేష్ పర్యవేక్షణలో విశాఖ స్టీల్ ప్లాంట్ అభివృద్ధి, పబ్లిక్ సెక్టార్ బలోపేతం, నిర్వాసితులకు న్యాయం, కార్మికుల సంక్షేమం అన్నీ సాధ్యమవుతాయని ఆయన స్పష్టం చేశారు. "ప్లాంట్ ప్రైవేటీకరణ అవుతుంది" అనే వాదనకు ఎలాంటి ఆధారాలు లేవని, ఎవరైనా ఇలాంటి ప్రచారం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఎల్లో సింగం ఆధ్వర్యంలో

# మత్తు దూరం... లక్ష్యం దిశగా ప్రయాణం!

### - ప్రజానాడి ద్వారా మానవ సంబంధాల ప్రాధాన్యంపై స్పష్టత

**దుగ్గిరాల,ఆగష్టు 19(ఎల్లో సింగం):** యువత మత్తు వ్యసనానికి బానిస కాకుండా, ఉన్నత స్థాయికి ఎదగాలని దృఢ సంకల్పంతో ఎల్లో సింగం ఆధ్వర్యంలో "ప్రజానాడి" రూపంలో యువత ఎదుగుదల లక్ష్యంగా డ్రగ్స్ మరియు మానవ సంబంధాలపై దుగ్గిరాల పీఎంశ్రీ జడ్పీ ఉన్నత హై స్కూల్, ఎస్‌వివిజి జడ్పీ ఉన్నత హై స్కూల్ పెద్దపాలెంలో మంగళవారం విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పటుచేశారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో మత్తు వ్యసనం బారీన పడకుండా మానవ సంబంధాలపై స్పష్టత కల్పించారు. ఈ కార్యక్రమంలో 'ప్రజానాడి చైతన్యంతో యువతకు జీవిత దిక్సూచి' అని మత్తు పదార్థాల దుష్ప్రభావాలను విద్యార్థులకు వివరించారు. యువత మత్తు వ్యసనంలో చిక్కుకుంటే వారి వ్యక్తిగత, సామాజిక ప్రగతికి పెద్ద ముప్పు అని హెచ్చరించారు. అందువల్ల యువత మత్తుకు దూరంగా ఉండాలని, తమ లక్ష్యాలపై కేంద్రీకరించాలని సూచించారు.

అంతేకాకుండా, మానవ సంబంధాల పట్ల అవగాహన పెంపొందించడమూ ఈ కార్యక్రమంలో ముఖ్యాంశంగా నిలిచింది. "ప్రజానాడి" మంచి మానవ సంబంధాలు జీవితాన్ని సంతోషకరంగా, విజయవంతంగా తీర్చిదిద్దడంలో ఎంత కీలకమో వివరించారు. యువతలో బలమైన సంబంధాలు, అవగాహన కలిగితేనే సమాజంలో మంచి మార్పులు సాధ్యమవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎల్లో సింగం ఛైర్మన్ వి.సూర్య చౌదరీ, డైరెక్టర్ నవీన్, కెమెరా మ్యాన్ సౌరభ్ కూమార్, ఎస్ కే రాజు కళ బృందం, నవులూరు పాఠశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.









# ఆదరణ 3లో మత్స్యకారులకు ప్రాధాన్యం

## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**అమరావతి :ఎల్లో సింగం ప్రతినిధి:** రాష్ట్రంలో మత్స్యకారులను అన్ని విధాలా అభివృద్ధే చేయడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. మత్స్యకారులకు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని తెలిపారు. ఆదరణ 3.0 పథకం అమలులో కూడా మత్స్యకారులకు ప్రాధాన్యమిస్తామన్నారు. మంత్రి సవితను తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. చైర్మన్ గా అవకాశ మిచ్చినందుకు సీఎం చంద్రబాబుకు, మంత్రి సవితకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, మత్స్యకారులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు నెరవేర్చుతున్నారన్నారు. ఇప్పటికే వేట విరామ సమయంలో ఇచ్చే ఆర్థిక సాయాన్ని రెట్టింపు చేస్తూ రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంచి అందజేశామన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో మత్స్యకారులకు రూ.10వేల చొప్పున అందజేశారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆర్థిక సాయాన్ని రెట్టింపు చేస్తూ కూటమి ప్రభుత్వం రూ.20 వేలు అందజేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.29 లక్షలకు పైగా మత్స్యకారులకు రూ.259 కోట్లను వారి ఖాతాల్లో జమ చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 217 ను రద్దు చేసిన ఘనత కూడా కూటమి ప్రభుత్వానిదేనన్నారు. చేపల వేట నిషేధకాలంలో మత్స్యకారులకు భృతి ఇవ్వాలని నిర్ణయించిన ఘనత కూడా సీఎం చంద్రబాబునాయుడిదేనన్నారు. మత్స్యకారులకు 50 ఏళ్లకే ఫించన్లు అందజేసిన ఘనత కూడా టీడీపీదేనన్నారు. 2014లో తొలిసారిగా వేట నిషేధ సమయంలో భృతి అందజేశారన్నారు. 2014-19 మధ్య అయిదేళ్లో రూ.788 కోట్లు మత్స్యకారులకు భృతి రూపంలో అందజేశామన్నారు. లీటర్ డీజిల్ పై రూ.9ల రాయితీ అందజేస్తున్నామన్నారు. వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందిన మత్స్యకారుని కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం అందజేస్తున్నామన్నారు.

**ఆదరణ 3.0లో ప్రాధాన్యం**

త్వరలో ప్రారంభించనున్న ఆదరణ 3.0 పథకంలోనూ మత్స్యకారులకు ప్రాధాన్యమివ్వనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. వేటకు కావాల్సిన ఆధునిక పరికరాలు అందజేసే ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. మత్స్యకారులను అన్ని విధాలా వేటకు కావాల్సిన ఆధునిక పరికరాలు అందజేసే ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. మత్స్యకారులను అన్ని విధాలా ఆదుకోవడమే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. అన్ని విధాలా ఆదుకోవడమే



సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. అంతకుముందు మంత్రి సవితను కలిసిన రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు ధన్యవాదాలు తెలిపారు. సీఎం చంద్రబాబు తనపై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా కృషి చేస్తానని తెలిపారు.నిలబెట్టుకునేలా కృషి చేస్తానని తెలిపారు. దీనిపై మంత్రి సవిత స్పందిస్తూ, మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులకు అందేలా కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మత్స్యకార సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా తమిరిశ పిఏసిఎస్ కమిటీ ప్రమాణ స్వీకారం

## నూతన కమిటీ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**నందివాడ: ఎల్లో సింగం ప్రతినిధి:** నందివాడ మండలం పిఏసిఎస్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం మంగళవారం సాయంత్రం గ్రామంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో ఎమ్మెల్యే రాము, కూటమి నాయకులు పాల్గొన్నారు. ముందుగా సొసైటీ చైర్మన్ గా తోట ధర్మరాజు, డైరెక్టర్లుగా కోగంటి సత్యనారాయణ, పిల్ల రమణమ్మ,బాధ్యతలు చేపట్టారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... రైతాంగ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందన్నారు. రైతాంగ బలోపేతానికి సహకార సంఘాలు చేయూతనివ్వాలని, కూటమి ఆకాంక్షలకు అనుగుణంగా రైతాంగ అభ్యున్నతిలో సహకార సంఘాలు భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పిలుపునిచ్చారు. అనంతరం చైర్మన్ తోట ధర్మరాజు, డైరెక్టర్లు కోగంటి





సత్యనారాయణ, పిల్ల రమణమ్మలను ఎమ్మెల్యే రాము మరియు కూటమి నాయకులు శుభాకాంక్షలు తెలిపి, సత్కరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి పిన్నమనేని బాబ్జి, గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్మన్ రవికుమార్, మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, టిడిపి నాయకులు జగన్మోహన్రావు, మాగంటి శ్రీనివాసరావు, కొడాలి రామరాజు, కొల్లి పెద్దబాబు, మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, టిడిపి నాయకులు జగన్మోహన్రావు, మాగంటి శ్రీనివాసరావు, కొడాలి రామరాజు, కొల్లి పెద్దబాబు, పాలడుగు ధర్మ పాల్, కొల్లి చిన్నబాబు, ఉప్పల వెంకటేశ్వరరావు, సింగరాల రాధాకృష్ణ, తోట వెంకటేశ్వరరావు, మద్దాలి కరుణాకర్, వెంకటరావు బాబు, మసిముక్కు వేణు, మోజెస్, పిల్ల సాల్మన్, శ్రీను, చలం, యేసు పాదం, కృష్ణయ్య,%ాం=% సాయి గంగరాజు, జీవరత్నం, నవీన్, తోట శ్రీను, పలువురు రైతులు, గ్రామ పెద్దలు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఆంజనేయపురం వద్ద వాహన తనిఖీల్లో పట్టుబడ్డ 20 ఎర్రచందనం దుంగలు

## రెండు కార్లు స్వాధీనం - ఒక స్మగ్లరు అరెస్టు

తిరుపతి బీ కరకంబాడీ-మామండూరు మార్గంలో ఆంజనేయపురం వద్ద వాహనాల తనిఖీల్లో 20 ఎర్రచందనం దుంగలు పట్టుబడగా, రెండు కార్లు స్వాధీనం చేసుకుని, ఒక స్మగ్లరును మంగళవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ శ్రీ ఎల్. సుబ్బారాయుడు గారి ప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీ పీ. శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో డీఎస్పీ శ్రీనివాసరెడ్డి మార్గానిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ఎస్ఐ సి వినోద్ కుమార్ టీమ్ సోమవారం రాత్రి ఎల్. సుబ్బారాయుడు గారి ప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీ పీ. శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో డీఎస్పీ శ్రీనివాసరెడ్డి మార్గానిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ఎస్ఐ సి వినోద్ కుమార్ టీమ్ సోమవారం రాత్రి నుంచి మామండూరు రోడ్డులో వాహన తనిఖీలు చేపట్టారు. మంగళవారం తెల్లవారుజామున రెండు కార్లు వేగంగా వస్తుండగా, అడ్డుపడి ఆపారు. ఒక వాహనం లోని డ్రైవర్ పారిపోగా మరో వ్యక్తిని పట్టుకున్నారు. వాహనాలు తనిఖీ చేయగా, వాటిలో 20 ఎర్రచందనం దుంగలు లభించాయి. పట్టుబడిన వ్యక్తిని కర్నాటక రాష్ట్రానికి చెందిన వ్యక్తి గా గుర్తించారు. దుంగలు, వాహనాలతో సహా పట్టుబడిన వ్యక్తిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. ఎస్ ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# పాలనలో చంద్రబాబే నెంబర్ వన్

- మంత్రి సవితతో పేదలు,కార్మికులు
- విజయవాడ రాణిగారితోట అన్న క్యాంటీన్ ను సందర్శించిన మంత్రి భోజనం చూస్తున్న వారితో మాటామంతి
- రూ.5ల భోజనంతో కడుపు నింపుకుంటున్నాం...
- ఇంటి భోజనంలా ఉంది...
- కూలి డబ్బులు మిగిలుతున్నాయి...
- చంద్రబాబుకు, పవన్ కు, లోకేశ్ కు ధన్యవాదాలు
- మంత్రి సవితతో కార్మికులు, పేదలు





భోజనం చాలా బాగుంది... ఇంటి భోజనంలా రుచిగా ఉంది... అన్న క్యాంటీన్ వల్ల కడుపు నిండా భోజనం చేస్తున్నాం... చిన్న చిన్న షాపులో పనిచేస్తున్న మాలాంటి వాళ్లకు రూ.5 లకే భోజనం దొరుకుతుండడంతో డబ్బులు మిగులుతున్నాయి... చాలా ఆనందంగా ఉంది... సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కు, మంత్రి లోకేశ్ కు మా ధన్యవాదాలు... పాలనలో సీఎం చంద్రబాబు నెంబర్ వన్... అని అన్న క్యాంటీన్ లో భోజనం చేస్తున్న పేదలు, కార్మికులు కొనియాడుతున్నారు. మంగళవారం గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయానికి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత పయనమయ్యారు. మార్గంలోని విజయవాడలోని రాణిగారితోట బాలాజీ నగర్ లో ఉన్న అన్న క్యాంటీన్ ను సందర్శించారు. అక్కడ భోజనం చేస్తున్నవారితో ముచ్చటించారు. సామాన్యురాలిలా తాను కూడా లైన్ లో నిల్చొని, రూ.5ల టోకెన్ తీసుకుని భోజనం చేశారు. తనతో పాటు భోజనం చేస్తున్న వారిని పేరు పేరునా అప్యాయంగా పలుకరించారు. భోజనం ఎలాగుంది... ఏం చేస్తున్నారు.. ఎక్కడభోజనం చేశారు. తనతో పాటు భోజనం చేస్తున్న వారిని పేరు పేరునా అప్యాయంగా పలుకరించారు. భోజనం ఎలాగుంది... ఏం చేస్తున్నారు.. ఎక్కడి ి నుంచి వచ్చారు...? అంటూ కుశల ప్రశ్నలు వేశారు. అందుకు అన్న క్యాంటీన్ లో భోజనం చేస్తున్నవారంతా సంతృప్తి వ్యక్తం చేశారు. 'ఇంటి భోజనంలా రుచిగా ఉంది.. కూలి పనిచేసుకుంటున్న మాలాంటి వారికి అన్న క్యాంటీన్ వల్ల ఎంతో మేలు కలుగుతోంది.. రూ.5లకే కడుపు నింపుగా భోజనం చేస్తున్నాం... బయట హొటల్ లో తినలేక ఆకలితో కడుపు మాడ్చుకునేవాళ్లం... ఇప్పుడు కూలి డబ్బులు మిగులుతున్నాయి... మా కష్టాన్ని తెలుసుకుని అన్న క్యాంటీన్లు ప్రారంభించిన సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు, మంత్రి లోకేశ్ కు ధన్యవాదాలు... పాలనలో సీఎం చంద్రబాబే నెంబర్ వన్..' అంటూ తమ ఆనందాన్ని అక్కడి వారంతా వ్యక్తంచేశారు. తల్లికి వందనం, ఉచిత గ్యాస్ పథకాలు అందాయా... ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం వినియోగించుకున్నారా..? అని అక్కడ భోజనం చేస్తున్న మహిళలను అడిగి మంత్రి తెలుసుకున్నారు. ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం వల్ల ఛార్జీలు మిగిలాయని, ఆ డబ్బులతో కుటుంబ అవసరాలు తీరుతున్నాయని మహిళలు ఆనందం వెలిబుచ్చారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న మరిన్ని పథకాల గురించి మంత్రి సవిత వివరించారు. చంద్రబాబు పాలనపై ప్రజల నుంచి వచ్చిన సానుకూల స్పందనపై మంత్రి సవిత ఆనందం వ్యక్తంచేశారు. అంతకు ముందు అన్న క్యాంటీన్ సందర్శనకు వచ్చిన మంత్రి సవిత పరిసరాలను, పాత్రలు శుభ్రం చేసే గదిని పరిశీలించారు. అన్న క్యాంటీన్ ను, ఎప్పటికప్పుడు ఆహార పదార్థాల పాత్రలను శుభ్రం చేస్తున్న సిబ్బందిని మంత్రి సవిత అభినందించారు. పేదలకు, కార్మికులకు రూ.5లకే భోజనం అందించాలన్న సీఎం చంద్రబాబు లక్ష్య సాధనలో భాగమైన సిబ్బంది సేవలను కొనియాడారు. మంత్రి సవిత వెంట పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# అర్జీని గడువులోగా సంతృప్త స్థాయిలో పరిష్కరించాలి

- రీ ఓపెన్ కి తావు లేకుండా ఆర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి.
-ఈ నెలాఖరు నుండి వర్షాలు కురవనున్న నేపథ్యంలో సంక్షేమ హాస్టళ్ళ ను తరచూ పర్యవేక్షించాలి
- సీజనల్ వ్యాదులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్




**తిరుపతి, ఎల్లో సింగం ప్రతినిధి:** :ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా రీ ఓపెన్ కి ఆస్కారం లేకుండా నాణ్యతతో కూడిన పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అధికారులతో ప్రత్యక్షంగా, రెవెన్యూ డివిజన్, అధికారులు,మునిసిపల్ కమీషనర్లు, తాహసిల్దార్లు, ఎం.పి.డి.ఓ లు, మండల అధికారులు తదితరులతో వర్చువల్ గా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (%ూ+=ూ%) అర్జీలు పరిష్కారంపై, జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు లతో కలిసి జిల్లా కలెక్టర్ డా .ఎస్. వెంకటేశ్వర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. పి.జి.ఆర్.ఎస్ లో వచ్చిన అర్జీలను నాణ్యతతో గడువులోగా పరిష్కారం చూపాలని, ఎలాంటి అలసత్వం ఉండరాదని తెలిపారు. పరిష్కార%శీ% చూపలేని అర్జీదారునికి స్పష్టంగా ఎండార్స్మెంట్ చేసి తెలపాలని ఆదేశించారు. రీ ఓపెన్ కి తావు లేకుండా పరిష్కారం చూపాలన్నారు. ప్రతి సోమవారం అన్ని మండల, డివిజన్ పరిధిలో తప్పని సరిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించాలని, ఈ కార్యక్రమం నిర్వహించు ప్రదేశం, సమయం అర్జిదారులకు తెలిసేలా సమాచారం ఇవ్వాలన్నారు. అర్జీదారులు వారి సమస్యల పరిష్కారం కొరకు పీజీఆర్ఎస్ కు రావడం జరుగుతుందని సంబంధిత అధికారులు ప్రతి అర్జీ దారునితో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను సావధాన%శీ%గా విని సంతృప్త స్థాయిలో పరిష్కార%శీ% చూపాలన్నారు. అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఎ కు వెళ్లకుండా రోజువారీగా అర్జీలను ఓపెన్ చేసి చూసుకుని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. పి.జి.ఆర్.ఎస్ కు వచ్చిన అర్జీలకు పరిష్కారం చూపకుండా నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని సంబంధిత శాఖాధికారులను కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాల్లోని 422 రెవెన్యూ గ్రామాలలో సంయుక్త సర్వేలను పగడ్బందీగా నిర్వహించాలని మండల సర్వేయర్లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

మారుతున్న వాతావరణ పరిస్థితుల కనుగుణంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, పారిశుధ్య నిర్వహణ లోపం లేకుండా నగరపాలక సంస్థ, మునిసిపల్ , పంచాయత్ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

మెడికల్ అధికారులు పి.హెచ్.సి ల పరిధిలో ప్రజలకు సీజనల్ వ్యాధుల పై అవగాహన కల్పించాలన్నారు.

అవసరం మేరకు మెడికల్ క్యాంపులు నిర్వహించాలన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో మురుగు కాలువల వద్ద నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు చర్యలు తిసుకోవాలని జిల్లా పంచాయతి అధికారికి సూచించారు. పంచాయత్ రాజ్ ఇంజనీర్లు ఆర్.డబ్ల్యు.ఎస్ శాఖల అధికారుల సమన్వయంతో చేతి పంపులను మరమ్మత్తు చేసి వాటి ద్వారా వచ్చే నీటిని పరీక్షలు నిర్వహించి సురక్షిత నీటిని ప్రజలకు అందించేలా చర్యలు తిసుకోవాలన్నారు. అలాగే జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్ళు, గురుకుల పాఠశాలలు సంక్షేమ శాఖల అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీ చేసి వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం ప్రారంభం అవుతున్నందున పాఠశాలలు, బి.సి, ఎస్.సి, ఎస్. టి, సంక్షేమ హాస్టళ్ళు , గురుకుల పాఠశాల భవనాలను సంబందిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ పిల్లలకి ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే భవనాల నందు మరమ్మత్తులు ఉన్నచో వెంటనే మరమ్మత్తులను చెయాలని అలా కాని పక్షంలో పిల్లలను సురక్షితమైన ప్రదేశాలలోకి తరలించాలని, ఈ అంశాల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని సంబందిత అధికారులను జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. పంచాయతి రాజ్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, మండల అధికారులు, సంబందిత శాఖాధికారులు సమన్వయంతో వర్షాలు సమీపిస్తున్ననేపథ్యంలో రోడ్లు, డ్రైనేజీలు, కాలువలు, చెరువు గట్టులు, బ్రిడ్జీలు, లోతట్టు ప్రాంతాల వద్ద వర్షాలు సమీపిస్తున్ననేపథ్యంలో రోడ్లు, డ్రైనేజీలు, కాలువలు, చెరువు గట్టులు, బ్రిడ్జీలు, లోతట్టు ప్రాంతాల వద్ద ఎటువంటి ప్రమాదాలు సంభవించకుండా చూడాలన్నారు. మందస్తు చర్యలలో భాగంగా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించి ఎటువంటి ప్రాణ నష్టం,ఆస్తి నష్టం సంభవించకుండా చూడాలని తెలిపారు. మలేరియా, డెంగ్యూ చికన్ గున్యా వంటి ప్రాణాంతక వ్యాధుల నుండి ప్రజలకు అవగాహన కల్పించేందుకు వైద్య ఆరోగ్య శాఖ వారు అన్ని పట్టణ, మండల, గ్రామీణ ప్రాంతాలలో గ్రామ సభలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 23న జరుగు స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర లో భాగంగా పట్టణ, మండల, గ్రామీణ ప్రాంతాలలో మలేరియా, డెంగ్యూ చికన్ గున్యా,వంటి ప్రాణాంతక వ్యాధుల పై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా వైద్య ఆరోగ్య శాఖ వారు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ రోజ్ మాండ్, జిల్లా పంచాయతి అధికారిని సుశీల దేవి, డీ ఆర్ డి ఏ పి డి శోభన్ బాబు, డ్వామా పిడి శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద్, సివిల్ సప్లై అధికారి రాజు, విద్యా శాఖాధికారి కుమార్, సంక్షేమ శాఖాధికారులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై ప్రచారం విస్తృతం చేయాలి

**- కూటమి పార్టీలన్నీ సమన్వయం తో ముందుకెళ్లాలి..**

**- పార్టీలో కష్టపడి పనిచేసేవారికి సముచిత గౌరవం, పదవులు**

**- కార్యకర్తల సంక్షేమమే ధ్యేయం గా ముందుకెళుతున్న పార్టీ...**

**- పార్టీ నేతలు, కార్యకర్తలకు ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు దిశా నిర్దేశం....**

మడకశిర :ఎల్లో సింగం ప్రతినిధి: కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రచారాన్ని మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఉందని పార్టీ నాయకులు, కార్యకర్తలకు మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అన్నారు. మడకశిరలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...... కేంద్రంలో ప్రధానమంత్రివర్యులు శ్రీ నరేంద్రమోడీ గారు, ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు, ఉపముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారు రాష్ట్రాభివృద్ధి కోసం సమన్వయంతో ముందుకు దూసుకెళు తున్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో 30ఏళ్లు వెనక్కి పోయిన రాష్ట్రాభివృద్ధిని తిరిగి పట్టాలెక్కించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, మంత్రివర్గం, అధికారులు అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఈ క్రమంలో ప్రజలకు కూటమి ప్రభుత్వం వల్ల జరుగుతున్న మంచిని ప్రజలకు అర్థమయ్యేలా చెప్పే బాధ్యతను గ్రామాలు, పట్టణాల్లో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు బాధ్యతగా తీసుకోవాల్సిన అవసరం ఉంది. పేదప్రజలకు ప్రభుత్వం చేసే మంచిని వక్రీకరించి ప్రజలను అబద్దాలతో తప్పుదారి పట్టించే సైకో జగన్మోహన్ రెడ్డి మరియు అతని సైకో ముఠాల కుట్రలను ధీటుగా ఎదుర్కోవాలి. ప్రజాసంక్షేమం, రాష్ట్రాభివృద్ధి కోసం పనిచేసే కూటమి ప్రభుత్వంపై జగన్మోహన్ రెడ్డి విషం చిమ్మడమే పనిగా పెట్టుకున్నాడు. ప్రజలకు జరుగుతున్న మంచి జగన్మోహన్ రెడ్డికి చెడుగా కనిపిస్తుంది. రాష్ట్ర ప్రజలకు జగన్మోహన్ రెడ్డి, వైసీపీ నేతలు అబద్దాలు చెప్పి నమ్మించాలనే ప్రయత్నాలు చేస్తున్నారు. వీటిని కూటమి పార్టీ నాయకులు ధీటుగా తిప్పికొట్టాలి. పార్టీలో



కష్టపడి పనిచేసేవారికి అడగకుండానే పార్టీ అధిష్టానం తగిన గుర్తింపు, పదవులు దక్కుతున్నాయి. కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా పార్టీ ముందుకెళుతోంది. ఈ క్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్రకార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# వరద నీటి పరిస్థితిని పరిశీలన

మచిలీపట్నం, ఎల్లో సింగం ప్రతినిధి: జిల్లాలో వరద పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం అంతా సంసిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ వరద పరిస్థితిని పరిశీలించేందుకు నాగాయలంక మండలంలో పర్యటించారు. తొలుత జిల్లా కలెక్టర్ మండల కేంద్రమైన నాగాయలంకలో శ్రీరామ పాద క్షేత్ర ప్రాంతాన్ని సందర్శించి అక్కడ వరద నీటి పరిస్థితిని పరిశీలించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి అక్కడ తహసిల్దారు, జలవనరుల శాఖ ఇంజనీర్లు, మత్స్యశాఖ అధికారులతో కాసేపు వరద పరిస్థితిపై సమీక్షించారు. వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉన్నందున వరద పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనించుకుంటూ తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. తదనంతరం జిల్లా కలెక్టర్ పంటిలో బయలుదేరి ఎదురు మొండికి వెళ్లి అక్కడ గొల్లమందకు వెళ్లే మార్గంలో తెగిపోయి పునరుద్ధరించిన 700 మీటర్ల రహదారిని పరిశీలించారు. మొన్నటి వరదల సందర్భంగా రహదారి తెగిపోవడంతో వెంటనే ఇసుక మూటలు, మట్టి, సరుగుడు చెట్ల గుంజలతో పంచాయతీరాజ్ ఇంజనీర్లు ఆ రహదారిని బాగుపరిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రకాశం బ్యారేజీ నుండి ప్రస్తుతం 4.3 లక్షల క్యూసెక్కుల నీరు కృష్ణానదికి వదిలారని, కృష్ణా నది పరివాహ ప్రాంతాల్లో వరద పరిస్థితి ఎలా ఉందో గమనించడానికి, క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది ఏ మేరకు సిద్ధంగా ఉన్నారో పరిశీలించేందుకు నాగాయలంక మండలంలో పర్యటనకు వచ్చామన్నారు. వరద పరిస్థితుల దృష్ట్యా ఉద్యోగులందరికీ సెలవులు రద్దు చేశామని, అందరూ తప్పనిసరిగా వారి ప్రధాన కార్య స్థానాల్లో అందుబాటులో ఉండాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. కావలసిన నిత్యావసర వస్తువుల అన్ని నిల్వలు, పడవలు, మత్స్యకారులను సిద్ధంగా ఉంచుకున్నామన్నారు. తహసిల్దార్లు, ఎంపీడీవోలు, పోలీస్ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించామన్నారు. వరద నీటి ప్రవాహం పెరిగితే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించామన్నారు. వారికోసం ప్రత్యేకంగా పునరావాస సహాయక కేంద్రాలను ఏర్పాటు చేశామని, అక్కడ ప్రజలకు కావలసిన నాణ్యమైన ఆహారము, మంచినీరు, వైద్య సదుపాయం కల్పించామన్నారు.ప్రకాశం బ్యారేజీ లోకి ఎగువ ప్రాంతాల నుండి వరద నీరు పెరిగే ఎగువ ప్రాంతాల నుండి వరద నీరు పెరిగే



అవకాశం ఉందని, ఆ ప్రకారం 6 లక్షల నుంచి 7 లక్షల క్యూసెక్కుల వరద నీరు రావచ్చన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తహసిల్దారు ఆంజనేయ ప్రసాదు, ఎంపీడీవో ప్రవీణ్, జలవనరుల శాఖ డిఈ గణపతి, ఏఈ రవితేజ, పంచాయతీరాజ్ ఏఈ సురేష్ బాబు,మత్స్యశాఖ అభివృద్ధి అధికారులు సునీత, ప్రతిభ,నాచుగుంట సర్పంచ్ నాగబాబు తదితర అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలి

మచిలీపట్నం, ఎల్లో సింగం ప్రతినిధి: ప్రకాశం బ్యారేజీ నుండి కృష్ణానదికి వరద ప్రవాహం ఉధృతంగా ఉన్నందున అధికారులందరూ వారి ప్రధాన కార్య స్థానాల్లో అందుబాటులో అప్రమత్తంగా ఉండి అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ వారి వాహనం నుండే నాగాయలంకకు వెళుతూ వరద పరిస్థితులపై జిల్లా అధికారులు, క్షేత్రాధికారులతో గూగుల్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రకాశం బ్యారేజీ నుండి 4.35 లక్షల క్యూసెక్కుల నీరు కృష్ణ నదికి వదిలారన్నారు. జిల్లాలో కృష్ణా నది పరివాహ ప్రాంతం ముఖ్యంగా తోట్లవల్లూరు, పెనమలూరు, కోడూరు, నాగాయలంక తదితర మండలాలు, బుడమేరు పరివాహక ప్రాంతం లోని మండలాల అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా వారి ప్రధాన కార్య స్థానంలో అందుబాటులో అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు వరద పరిస్థితిని గమనించుకొని తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వరదలు నియంత్రణకు వచ్చేంతవరకు ఎవరికి ఎటువంటి సెలవులు ఉండవని స్పష్టం



చేశారు. ముఖ్యంగా వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, జలవనరులు, పంచాయతీరాజ్ ఇంజనీర్లు, సచివాలయ సిబ్బంది అందరూ వరద ఉధృతి తగ్గేంతవరకు వారి ప్రధాన కార్య స్థానాల్లో అందుబాటులో ఉండాలన్నారు. వరద పరిస్థితిపై సమాచారం ఎప్పటికప్పుడు పైస్థాయి అధికారులకు చేరవేయాలన్నారు. వరద నీరు 6 లక్షల క్యూసెక్కులకు దాటితే లంక గ్రామాల్లోని ప్రజలను తప్పనిసరిగా సురక్షిత ప్రాంతాలకు చేరవేయాలన్నారు. ఇందుకోసం అవసరమైన పడవలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. పడవలను అవసరమైన ప్రదేశాలకు చేరవేయడానికి కావలసిన ట్రక్కులను, క్రేన్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా తోట్ల వల్లూరు మండలంలో వరద ఉధృతంగా ఉన్నందున, అందుబాటులో ఉన్న 17 పడవలను ఈరోజు సాయంత్రమే ఆయా ప్రాంతాలకు తరలించాలన్నారు. గర్భవతులు, బాలింతలు, డయాలసిస్ రోగులను చిన్న పిల్లలు, వృద్ధులు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారిని ముందుగానే సురక్షిత ప్రాంతాలకు చేరవేయాలన్నారు. పునరావాస కేంద్రాల్లో ప్రజలకు కావలసిన ఆహారము, మంచినీరు, వైద్య శిబిరం తదితర ఏర్పాట్లు పక్కాగా చేయాలన్నారు. గత సంవత్సరం వరదల సందర్భంగా లంక గ్రామాల్లో పశువులను వదిలి రావడానికి ప్రజలు అంగీకరించక అక్కడనే ఉండిపోయారన్నారు. ఈసారి మాత్రం పశువులను కూడా ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. గత సంవత్సరం వచ్చిన వరదల సమయంలో పోలీసు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది చాలా బాగా పనిచేశారని అదే స్ఫూర్తితో ఈసారి కూడా చాలా జాగ్రత్తగా సమన్వయంతో పని చేయాలన్నారు. లైఫ్ జాకెట్లు కలెక్టరేట్లో అందుబాటులో ఉన్నాయని వాటిని పోలీస్ శాఖ వారు తీసుకొని అవసరమైనచోట్ల వినియోగించాలన్నారు. జిల్లా ఎస్పీ గంగాధర్ రావు మాట్లాడుతూ రాత్రి సమయంలో వరద నీటి పరిస్థితి ఎలా ఉందో తెలియక కాజ్ వేలుదాటేందుకు కొందరు ప్రజలు ప్రయత్నిస్తుంటారని అక్కడ తప్పనిసరిగా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలన్నారు.

## కాణిపాకం వినాయక బ్రహ్మోత్సవాలకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి ఆహ్వానం

### మంత్రి కి ఆహ్వానం అందజేసిన పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్, ఆలయ అధికారులు, అర్చకులు.



చిత్తూరు జిల్లా కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో ఈనెల 27వ తేదీ నుండి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారిని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారు, ఆలయ అధికారులు, అర్చకులు మర్యాదపూర్వకంగా సచివాలయంలోని మంత్రిగారి ఛాంబర్‌లో కలిసి ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గారికి అర్చకులు ఆశీర్వచనం చేసి ప్రసాదం అందజేశారు.

# బందరులో మంత్రి కొల్లు రవీంద్ర బిజీ బిజీ

- గిలకలదిండిలో ఓవర్ హెట్ ట్యాంకు, ఐస్ క్రషింగ్ ఫ్యాక్టరీ ప్రారంభం
-ఆర్టీసీ బస్టాండు వద్ద 'స్త్రీ శక్తి-ఉచిత బస్సు'పై ప్రచారం
-ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చిన చెక్కుల పంపిణీ
-బందరు కోటలో ఉచిత సుజలం ప్లాంటు ప్రారంభం
-మచిలీపట్నం అభివృద్ధికి అలుపెరుగక కృషి చేస్తానన్న మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం, ఎల్లో సింగం ప్రతినిధి:
మచిలీపట్నం నియోజకవర్గంలో రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సుడిగాలి పర్యటన చేశారు. ప్రారంభోత్సవాలు, పథకాలపై ప్రచారం, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ నిర్వహించారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం తన ముందున్న తక్షణ కర్తవ్యమని పేర్కొన్నారు. నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో 55 మంది లబ్దిదారులకు రూ.31.28,233 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను, రూ.10 లక్షల విలువైన ఒక ఎల్ఓసీని పంపిణీ చేశారు. ఇప్పటి వరకు 267 మంది లబ్దిదారులకు రూ.3.58 కోట్ల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందించినట్లు తెలిపారు. పేదల ఆరోగ్య భరోసాకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరమని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు. మాజీ మంత్రి వర్యులు నడకుదిటి నరసింహారావు 74వ జయంతి సందర్భంగా బందరుకోట ప్రజానీకం దాహార్తి తీర్చేలా 'సుజలం ఉచిత తాగునీటి ప్లాంట్'ను ప్రారంభించారు. ఈ ప్రాంత ప్రజలు తాగునీటి కోసం పడుతున్న అవస్థల్ని కల్లారా చూశానని, వాటిని పరిష్కరించడమే లక్ష్యంగా ప్లాంట్ ఏర్పాటు చేశామన్నారు. గిలకలదిండిలో ఏర్పాటు చేసిన ఓవర్ హెడ్ ట్యాంకుని పున:ప్రారంభించారు. తాగు నీరు అనేది ప్రజల కనీస అవసరమని, దాన్ని పరిష్కరించేందుకు 2014-19లోనే రూ.1.61 కోట్లతో నిర్మాణం చేపట్టి ప్రారంభించాం. తర్వాత వచ్చిన పాలకులు నిరుపయోగంగా మార్చడంతో ప్రజలకు తాగునీటి అవస్థలు మొదలయ్యాయి.



గతంలో ఇక్కడి ప్రజలు తాగునీటి కోసం ఎక్కడెక్కడికో వెళ్లాల్సి వచ్చేది. జగన్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా మరో రూ.20 లక్షల వ్యయం చేసి పున:ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. డైరెక్ట్ పంపింగ్‌తో పాటుగా.. రిజర్వాయర్ నుండి కూడా నీరందించే అవకాశం కలిగిందని మంత్రి కొల్లు రవంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం ఆర్టీసీ కాంప్లెక్సు వద్ద మహిళలతో ముచ్చటించారు. స్త్రీ శక్తి-ఉచిత బస్సు పథకం అమలుపై మహిళల నుండి అభిప్రాయాలు తెలుసుకున్నారు. మహిళలకు ఇచ్చిన ఉచిత బస్సు హామీని అమలు చేసుకున్నందుకు సంతోషంగా ఉందన్నారు. బస్సులో ప్రయాణిస్తున్న మహిళలతో ముచ్చటించారు. వారికి టికెట్లు అందించారు. మహిళలంటే మహాశక్తి స్వరూపిణులని, వారిని సంతోషంగా చూసుకోవడం మా బాధ్యత అని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కార్యక్రమాల్లో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ రావు, కొనకళ్ల జగన్నాథరావు, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ, మున్సిపల్ మాజీ ఛైర్మన్ బాబా ప్రసాద్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ ఏఎంసి డైరెక్టర్ గా టీడిపి సీనియర్ నాయకులు గోరజాన చంద్రమౌళి

పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:
పార్వతీపురంనియోజకవర్గంలో పార్వతీపురం పట్టణ మార్కెట్ యార్డ్ లో మంగళవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారణ మహెూత్సవానికి ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఏఎంసి డైరెక్టర్ సహాయకుని గా టిడిపి 'పార్టీ, సూడిగాం గ్రామం మాజీ సర్పంచ్ గోరజాన చంద్ర మౌళిని. స్థానిక ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర నియమించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నియోజకవర్గంలో కష్టపడి పనిచేసే ప్రతీ టిడిపి కార్యకర్తలకు, నాయకులకు చంద్రన్న పరిపాలనలో గట్టి సపోర్ట్(అదే అన్ని విధాల ముందుగా ఆదుకుంటుంది అని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర తెలియపరిచారు. టిడిపి సీనియర్ నాయకులు గోరజాన చంద్రమౌళి నీ మార్కెట్ యార్డ్ ఏఎంసి డైరెక్టర్ గా గుర్తించి,చంద్రబాబు నాయుడు టీడిపి కుటుంబానికి చెందిన తమకు ఈ పదవి ఇచ్చినందుకు సంతోషం వ్యక్తపరుస్తూ కుటుంబ సభ్యులు హృదయ



పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## సీతంపేటలోనే ఐటిడిఎ డిడి కార్యాలయం కొనసాగించాలి



సీతంపేట ఆగస్ట్ 19(ఎల్లో సింగం)
సీతంపేటలోనే ఐటిడిఎ డిడి కార్యాలయం కొనసాగించాలని ఆదివాసీ నాయకులు బిడ్డిక దమయంతినాయుడు అన్నారు. మంగళవారం స్థానిక సామాజికభవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ రాష్ట్రపునర్విభజన కమిటీ సీతంపేటకు రానున్న సందర్భంలో అత్యవసర సమావేశంనిర్వహించినట్లు చెప్పారు. సీతంపేట ప్రజలభవిష్యత్తు సీతంపేటలోనే ఐటిడిఎ,ట్రైబల్ వెల్ఫేర్ డిడి కార్యాలయం యధావిధిగా కొనసాగించాలన్నారు. దీనిపైమరోసారి అత్యవసర సమావేశానికి అన్ని సంఘాలతో సమావేశంఉంటుందన్నారు. కార్యక్రమంలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘ నాయకులు,ఆదివాసీ జెఎసి నాయకులు, రాజకీయ ప్రతినిధులు ట్రైబల్ అడ్వైజర్ కమిటీసభ్యులు సవర మాలయ్య, సవరతోటముఖలింగం, సవర జాన్, మండంగివిశ్వనాథం, మీడియా ప్రతినిధి బిడ్డిక రామ్మోహన్రావు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ యువకుల ఐక్యత భవిష్యత్తు పై కార్యవర్గ సమావేశం

### ఎమ్మార్పీఎస్ మన్యం జిల్లా అధ్యక్షులు గొడబ ప్రభాకర్ మాదిగ

పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:
పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న ఆదేశానుసారం పెదబొండపల్లి గ్రామము లో మాదిగ యూత్ మీటింగ్ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గొడబ ప్రభాకర్(సీనియర్ జర్నలిస్ట్) ఆధ్వర్యంలో సమావేశం జరపబడింది. ఈ కార్యక్రమం లో ఉమ్మడి జిల్లా ఎం.ఈ.ఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చింతాడ అప్పా రావు మాదిగ టీచర్, పెదబొండపల్లి గ్రామ మాదిగల యువజనులతో సమావేశం అయ్యారు. పెదబొండపల్లి గ్రామంలో యూత్ అందరూ మాదిగ జాతి బిడ్డలు అందరూ ఐక్యమత్యం తో కలిసి మెలిసి ఉన్నత ఆశయాలు తో ముందుకు వెళ్లాలి అని మాదిగ జాతి ప్రయోజనాలు కాపాడి ఈ పోటీ ప్రపంచం లో నెగ్గి ముందు చూపు తో ఉండాలి అని,విద్య, వైద్య, పారిశ్రామిక, వ్యవస్థ లు లో ప్రవేశించి మన మాదిగ జాతి వారు లో ఉన్న పేదరికాని, అవిద్యను పారద్రోలి, ఉన్నత మైన ఆలోచనలు కలిగి తోటి వారికి సహాయం చేస్తూ మాదిగల ఉనికి కి పెద్ద పీట వేయాలి అని పేర్కొన్నారు. ప్రతి నెల మాదిగ యువత



యూనిట్ గా కూడుకొని మనలోని మనము సమీక్షించి కొని ముందుకి వెళ్ళాలి అని చెప్పారు. ఈ కార్యక్రమం లో గ్రామ మాదిగ యువకులు పాల్గొని జయప్రదం చేశారు.

## వికలాంగుల మరియు వృద్దుల అభ్యున్నతి కృషి చేయాలి

గుంటూరు, :ఎల్లో సింగం ప్రతినిధి:
వికలాంగుల మరియు వృద్దుల అభ్యున్నతి కృషి చేయాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. మంగళవారం రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల మరియు వయోవృద్దుల కార్పోరేషన్ చైర్మన్ గా



ఎన్నికైన గడుపూటి నారాయణ స్వామి మేయర్ ను నగర పాలక సంస్థలోని ఆయన ఛాంబర్ నందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మేయర్ ఆయనను శాలువా మరియు పుష్పగుచ్చంతో సత్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని, ముఖ్యంగా వికలాంగుల మరియు వృద్దుల సంక్షేమానికి కృషి చేయాలని తెలిపారు.

## మదనపల్లి ట్రాఫిక్ నూతన సి ఐ గురునాధ్ భాధ్యతలు

### ఎమ్మెల్యే షాజహాన్ భాషను మర్యాదపూర్వకంగా కలిశారు

మదనపల్లి, ఆగస్టు 19/(ఏలో సింగం)
స్వీకరించిన సంధర్భంగా మధనపల్లి ఎమ్మెల్యే శ్రీ ఎమ్ షాజహాన్ భాష నీ మర్యాదపూర్వకంగా పుష్పగుచ్చం ఇచ్చి కలవడం జరిగింది ఎమ్మెల్యే షాజహాన్ భాష మాట్లాడుతూ మదనపల్లి నియోజకవర్గం లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుని ప్రజలకు అన్ని విధాలుగా సహకరిస్తూ మీ వంతు మీ డ్యూటీ సక్రమంగా నిర్వహిస్తూ



ప్రజలకు అందుబాటులో ఉండి సహకరించాలని సూచించారు గురునాథ్ కి గుడ్ లక్ అని చెబుతూ బెస్ట్ ఆఫ్ లక్ చెప్పారు

# సీనియర్ పాత్రికేయునికి సన్మానం

కృష్ణాజిల్లా : పామర్రు : ఆగస్ట్:19: ఎల్లో సింగం న్యూస్

బోధిసత్వ ఫౌండేషన్ ప్రథమ వార్షికోత్సవంలో రాజ్ న్యూస్ కృష్ణాజిల్లా బ్యూరో... అడపా సాయిబాబు ను శాలువాలతో సత్కరించి మెమొంటో అందజేసిన గుడివాడ డి.ఎస్.పి వి ధీరజ్ వినీల్. బోధిసత్వ ఫౌండేషన్ ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొన్న డి.ఎస్.పి. వి. ధీరజ్ వినీల్ చేతుల మీదగా..

పామర్రు శ్రీనివాస ఫంక్షన్ హాలులో...

దివిసీమ సీనియర్ పాత్రికేయులు...

ఏపీయూడబ్ల్యూజే కృష్ణా జిల్లా నాయకులు...అడపా సాయిబాబు ను శాలువాలతో సత్కరించి మేమెంటు అందించి అభినందనలు తెలియజేశారు.

సన్మాన గ్రహీత సీనియర్ పాత్రికేయులు అడపా సాయిబాబు మాట్లాడుతూ...

జర్నలిస్ట్ రంగంలో విలువలతో కూడిన రాజకీయ నాయకులను ఎప్పుడు గుర్తిస్తూనే ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందవలసిన సంక్షేమ పథకాలు అందటంలో నిక్కచ్చిగా సమాజానికి తెలియజేయడంలో.. ప్రభుత్వానికి ప్రజలకు సమన్వయకర్తలుగా తమ వృత్తి బాధ్యతలను నెరవేరుస్తూ తమ కర్తవ్యాన్ని పాటిస్తున్న మీడియా మిత్రులకు పోలీసు మిత్రులకు అభినందనలు తెలియజేస్తూ.. ప్రజలకు మరింత ఉత్తమ సేవలు అందిస్తూ ప్రభుత్వానికి ప్రజలు వారిదిగా ఉంటూ అనేక సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని అడపా సాయిబాబు తెలియజేశారు.

డి.ఎస్.పి ధీరజ్ వినీల్ కామెంట్స్...

జర్నలిస్టు స్వేచ్ఛగా వార్తలు రాయడన్ని స్వాగతించారు జర్నలిస్టులకు ...పోలీసులకు మధ్య ఉన్న సంబంధం తోబుట్టువుల బంధంగా అభివర్ణించారు సమాజ శ్రేయస్సు కు పాటుపడటంలో సమాజ శ్రేయస్సు కు పాటుపడటంలో ఒకరు లేకుండా ఒకరు ఊహించుకోవడం కష్టతరం అన్నారు జర్నలిస్టులు ప్రజలకు మంచి చేయాలని తలంపుతో ఉంటారని, సమాజంలో ఉన్న చెడును బహిర్గతం చేయాలని దృఢ సంకల్పంతో ఉంటారని...దాని సమగ్రత కోసం ఎంతో కష్టపడతారన్నారు పామర్రు నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా, పత్రిక విలేకరులు పనితీరును అభినందించారు చెప్పేది రాసేది కాకుండా... రాయని వార్తలు కూడా ఎంతో ప్రాధాన్యత ఉంటుందన్నారు ప్రభుత్వ అనుమతి లేని వార్తలు రాయడానికి వీలు పడనప్పుడు ఒక పేజీలో కాళీ అలాగే ఉండిపోవడం చూసానని ఒక దినపత్రికను ఉద్దేశించి మాట్లాడారు

మీరు చెప్పే మంచి ప్రజల్లోకి వెళు _ందన్నారు తొలుత ఐదు మండలాల్లోని పత్రిక విలేఖరులు, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులను ఆయన శాలువాలతో సత్కరించి, మెమోంటోలు అందజేశారు

అనంతరం డి.ఎస్.పి. ధీరజ్ వినిల్, పామర్రు, పమిడిముక్కల సర్కిల్ ఇన్స్పెక్టర్స్ వి.సుభాకర్, చిట్టిబాబు, పామర్రు, పెదపారుపూడి, మొవ్వ, తోట్లవల్లూరు ఎస్సైలను ఫౌండేషన్ సభ్యులు, విలేకరులు ఘనంగా సమాచారం





# కీలక ఖనిజాల అన్వేషణలో సింగరేణి “బంగారు” అడుగు...

- **వేలంలో కర్ణాటక దేవదుర్గ్ లోని బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్ దక్కించుకున్న సింగరేణి.**
- **సింగరేణి చరిత్రలో తొలిసారిగా కీలక ఖనిజ రంగంలోకి ప్రవేశం**
- **సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ వెల్లడి.**
- **రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అభినందనలు.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 19( ఎల్లో సింగం)

సింగరేణి భవన్ :సింగరేణి సంస్థ కీలక ఖనిజరంగంలోకి ప్రవేశించాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం కార్యరూపం దాల్చింది. కర్ణాటకలోని దేవ దుర్గ్ లోని బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్ కోసం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని గనుల మంత్రిత్వ శాఖ నిర్వహించిన ఆన్లైన్ వేలంలో 37.75 శాతం రాయల్టీ ని కోట్ చేయడం ద్వారా సింగరేణి ఎల్–1 బిడ్డర్గా నిలిచినట్లు సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ మంగళవారం తెలిపారు. తద్వారా కీలక ఖనిజాన్వేషణలో సింగరేణి శుభారంభం చేసినట్లు అయిందన్నారు. సింగరేణిని ఇతర రంగాల్లోకి విస్తరించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా చేస్తున్న ప్రయత్నంలో తొలి విజయాన్ని సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. రానున్న ఐదేళ్లలో ఈ గనుల్లో అన్వేషణను పూర్తి చేస్తామన్నారు.

**త్వరలోనే కర్ణాటకలో సింగరేణి అన్వేషణ....**

కర్ణాటక దేవదుర్గ్ లోని బంగారం, రాగి నిక్షేపాలు ఉన్న ఈ ప్రాంతంలో సింగరేణి అన్వేషణ విభాగం ఆధ్వర్యంలో త్వరలో పరిశోధన చేయనుంది. వివిధ రకాల అన్వేషణల అనంతరం తుది ఫలితాలను కేంద్ర ప్రభుత్వానికి నివేదిక రూపంలో సమర్పించాల్సి ఉంటుంది. అనంతరం కేంద్రం ఈ గనులను మైనింగ్ కోసం వేలంలో వేస్తుంది. ఆ గనులను సింగరేణి లేదా ఇతర సంస్థలు దక్కించుకోవడానికి అవకాశం ఉంటుంది. ఈ గనులను మైనింగ్ కోసం దక్కించుకున్న సంస్థలు రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీలో 37.75 శాతాన్ని ఆ గని జీవిత కాలం పాటు సింగరేణికి చెల్లించాల్సి ఉంటుంది. ఈ అన్వేషణ కోసం సుమారు 90 కోట్ల రూపాయలు వ్యయం అవుతుండగా.. అందులో రూ.20 కోట్లను కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ గా చెల్లిస్తుంది.

**రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అభినందనలు**

బొగ్గు మైనింగ్ లో 136 ఏళ్ల సుదీర్ఘ అనుభవం ఉన్న సింగరేణి సంస్థ తొలిసారిగా బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్సు వేలం ద్వారా దక్కించుకోవడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు తమ హర్షం ప్రకటించారు. సింగరేణి సంస్థ తనకున్న అపారమైన అన్వేషణ అనుభవం, బొగ్గు తవ్వకం అనుభవంతో కీలక ఖనిజాల అన్వేషణలోనూ దేశంలో ఒక అగ్రగామి ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు తమ హర్షం ప్రకటించారు. సింగరేణి సంస్థ తనకున్న అపారమైన అన్వేషణ అనుభవం, బొగ్గు తవ్వకం అనుభవంతో కీలక ఖనిజాల అన్వేషణలోనూ దేశంలో ఒక అగ్రగామి సంస్థగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో సింగరేణి అంతర్జాతీయ సంస్థగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని సంస్థ సీఎండీ శ్రీ ఎన్.బలరామ్కు,



ఉద్యోగులందరికీఅభినందనలు తెలియజేశారు.

**మూడు గనుల వేలంలో పాల్గొన్న సింగరేణి...**

కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది మార్చి 13వ తేదీన మొత్తం 13 కీలక ఖనిజాల అన్వేషణ లైసెన్స్ ల కోసం వేలం ప్రక్రియను ప్రారంభించింది. ఇందులో సింగరేణి సంస్థ పాలుపంచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. ఈ నేపథ్యంలో అన్వేషణకు అనువైన బ్లాక్లపై సింగరేణి నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసి అధ్యయనం చేయడం జరిగింది. అనంతరం మధ్య ప్రదేశ్ లోని పదార్ లోని ప్లాటినమ్ గ్రూప్ ఎలిమెంట్స్ బ్లాక్, ఆంధ్రప్రదేశ్ లోని చంద్రగిరి వద్ద ఉన్న ఒంటిల్లులోని రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ బ్లాక్, కర్ణాటకలోని బంగారం, రాగి బ్లాక్లు తమకు అనువైనవని గుర్తించడం జరిగింది. వీటి కోసం ఈ నెల 13, 14, 19 తేదీల్లో కేంద్ర ప్రభుత్వం ఆన్లైన్ వేలం నిర్వహించింది. ఇందులో ఈ నెల 19వ తేదీన జరిగిన వేలంలో కర్ణాటకలోని దేవ దుర్గ్ లోని బంగారం, రాగి బ్లాక్ల అన్వేషణ లైసెన్సు సింగరేణి దక్కించుకోవడం విశేషం.

## హామీలను నెరవేర్చే ఘనత చంద్రబాబుకే దక్కుతుంది

### - గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ గూడూరు

రాష్ట్ర ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నూరు శాతం అమలపరిచే ఘనత చంద్రబాబుకే గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే సునీల్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం నాయిబ్రాహ్మణులకు చెప్పిన విధముగా చేసినందుకు నాయిబ్రాహ్మణులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి టవర్ క్లాక్ సెంటర్లో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ నాయిబ్రాహ్మణులకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ అందిస్తామని ఇచ్చిన హామీని అమలు పరచారన్నారు.అలాగే ప్రతి దేవాలయం నందు సభ్యులుగా ఒకరిని నియమిస్తూ నిర్ణయం తీసుకుందన్నారు.దేవాలయాలలో పనిచేసే వాయిద్య కళాకారులకు 15000 నుండి 25000 అందించేలా చేసిందనీ తెలిపారు. నాయి బ్రాహ్మణులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను



అమలు పరిచినందుకు నాయి బ్రాహ్మణులు ర్యాలీ చేసి, ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం సంతోషకరమన్నారు..

గత ప్రభుత్వం లాగా మోసపు మాటలు చెప్పే ప్రభుత్వం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు పట్టణంలోని నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ నాని మాగులూరి కు ఉత్తమ సేవా పథకం అవార్డు

నందిగామ ఎల్లో సింగం ఆగస్టు 19



79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా డిస్ట్రిక్ట్ కమిషనరేట్ నందు కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవ గౌర పురస్కారాలు ఇవ్వడం జరిగింది, నందిగామ పోలీస్ స్టేషన్ నందు కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న మాగులూరి నాని బాబు కు ఈ పురస్కారం ఇవ్వడం జరిగినది. ఉత్తమ సేవ పథకం అవార్డు అందుకున్నారు. ఈ అవార్డు దక్కించుకున్నందుకు , పోలీస్ కమిషనర్ మరియు ఏ సి పి ఏ బి జి తిలక్ సీఐ వై వి వి ఎల్ నాయుడు అభినందించారు.

# ఈ నెల 23 న కేవీరఆర్ కాలేజీ, నందిగామలో మెగా జాబ్ మేళా

## పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**-ఎస్ఎస్‌సీ నుంచి బీటెక్, పీజీ వరకు ఉద్యోగావకాశాలకు వేదిక**

**-20కి పైగా ప్రముఖ కంపెనీలు, 2 వేల ఉద్యోగుల కల్పనే లక్ష్యంగా జాబ్ మేళా నిర్వహణ..**

నందిగామ ఎల్లో సింగం

నందిగామ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 23 వ తేదీ నిర్వహించనున్న మెగా జాబ్ మేళాకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాకు సంబంధించిన సమగ్ర సమాచార పోస్టర్లను ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారు మంగళవారం వారి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ నందిగామ, కే వీ ఆర్ కాలేజీ ప్రాంగణంలో ఈ నెల 23 వ తేదీ శనివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మెగా జాబ్ మేళా జరుగుతుందని తెలిపారు. జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకునేలా వివిధ మార్గాల ద్వారా సమాచారాన్ని చేరవేస్తున్నట్లు వెల్లడించారు. యువతకు సుస్థిర ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు ముందుగా ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ లింకు లో నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, ఏదైనా డిగ్రీ, బీటెక్, పీజీ పూర్తిచేసిన అర్హత ఉన్నవారికి వివిధ కంపెనీలు ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు నందిగామ నియోజకవర్గం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వివరించారు. జాబ్ మేళాను ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వివరించారు. జాబ్ మేళాను సద్వినియోగం చేసుకునేందుకు ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదని ఆమె వివరించారు. ఈ



కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ జగత్ చాముండేశ్వరి గుడి మాకు వద్దు

**- కొండూరు గ్రామ పంచాయతీ ప్రజలు తీర్మానం**

**- గత ఎంతో కాలంగా నడుస్తున్న వివాదానికి పడిన తెర**

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట డివిజన్ ఎల్లో సింగం రిపోర్టర్ ఆగస్టు పంతొమ్మిది








గత ఎంతో కాలంగా తడ మండలం కొండూరు గ్రామంలో నూతనంగా నిర్మించ తలచిన శ్రీ జగత గురు చాము దేశ్వరి గుడి వివాదానికి మంగళవారం తెరపడింది. జగత్ చాముండేశ్వరి గుడి నీ నిర్మించాలని గత కొంత కాలంగా ఊరి బైట వ్యక్తులు ఆసాకుతో ఆ ప్రాంతం లో ఉన్న విలువైన భూములను అన్యాక్రాంతం చేయాలని పథకం పన్నారు ఐతే కొండూరు గ్రామస్థులు పట్టువదలని విక్రమార్కులు లాగా జిల్లా కలెక్టర్ సూళ్లూరుపేట ఆర్డీఓ అధికారులవద్దకు తిరిగి చివరికి గ్రామంలో కలెక్టర్ ఆదేశాలతో గ్రామ సభ ఏర్పాటు చేశారు. జగత్ చాముండేశ్వరి గుడి నిర్మాణం పై తాడ మండలం కొండూరు సచివాలయంలో గ్రామసభ ఏర్పాటు చేశారు

గ్రామ సభలో సర్పంచ్, ఎంపీడీవో, తహసిల్దార్, సీఐ, తడ,సూళ్లూరుపేట ఎస్సైలు, వార్డు మెంబర్లు గ్రామస్థులు భారీ సంఖ్యలో పాల్గొనీ కొండూరు గ్రామంలో ఏ దేవత గుడి మాకు వద్దు మా గ్రామ దేవత కొండూరమ్మ తల్లె మాకు చాలు అని ముక్తకంఠంతో శ్రీ జగత్ చాముండేశ్వరి గుడి మాకు వద్దని కొండూరు గ్రామస్తులు ఖండించారు. కొండూరు పంచాయతీలోని 10 మంది వార్డు నెంబర్ లలో 9 వార్డు మంది వార్డు సభ్యులు ముక్తకంఠంతో జగత్ చాముండేశ్వరి గుడి వద్దని ఖండించారు అంతే కాక వార్డు మెంబర్లు మైన మా వద్ద వీధి లైట్లుకు, రోడ్లు వేసేందుకు సంతకాలు తీసుకున్నారని వార్డు మెంబర్లు తెలిపారుశ్రీ జగత్ సముండేశ్వరి గుడిని తక్షణమే తొలగించేందుకు తీర్మానించినట్లయితే మేము ఎక్కడైనా సంతకాలు పెడతామని వార్డు మెంబర్లు తెలియజేశారు వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు ముక్తకంఠంతో ఖండించిన విధానాన్ని పంచాయితీ తీర్మానం చేసి త్వరలో శ్రీ జగత్ చాముండేశ్వరి గుడి విషయంలో తగు చర్యలు తీసుకుంటామని అధికారులు తడ మండల తహసీల్దార్ ఎంపిడిఓ తెలియజేశారు.

# నందిగామ ఏరియా హాస్పిటల్ ఎల్.టీ ఎస్.రవికిరణ్ కి ఉత్తమ ల్యాబ్ టెక్నీషియన్ అవార్డు

నందిగామఎల్లో సింగం








79 వ స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకుని విజయవాడ కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించి నటువంటి కార్యక్రమం లో లిఎన్.టీ.ఆర్ జిల్లా నుండి ఉత్తమ ల్యాబ్ టెక్నీషియన్ కేటగిరిలో అవార్డు అందుకున్న ఎస్. రవి కిరణ్ఏరియా హాస్పిటల్ నందిగామకు ఈ అవార్డు రావడం పట్ల హాస్పిటల్ సూపరింటెండెంట్ కె వి.ఎస్ సత్యనారాయణ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు

## మున్సిపల్ శానిటరీ సెక్రటరీల సమావేశం లో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్



నందిగామ ఎల్లో సింగం

ఏపీ ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశానుసారం నందిగామ పురపాలకసంఘ కార్యాలయము నందు మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి అధ్యక్షతన శానిటరీ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్ , శానిటరీ సెక్రటరీల సమావేశం నిర్వహించడం అయినది . ఈ సమావేశంలో చైర్పర్సన్ మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పట్టణంలోని డ్రైనేజీ వ్యవస్థను , చెత్త సేకరణను ఎల్లప్పుడూ పర్యవేక్షిస్తూ ఉండాలని పట్టణ ప్రజలకు చెత్త పేరుకు పోకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను పై అవగాహన కల్పిస్తూ ఉండాలని సిబ్బంది పనితీరు ఎప్పటికప్పుడు మెరుగు పరుస్తూ ఉంచాలని నందిగామను స్వచ్ఛ నందిగామ దిశగా అడుగులు ముందుకు వేద్దామని సూచించారు.

ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ కే . దుర్గాప్రసాద్ , సచివాలయ శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో,కష్ట నష్టాల్లో అన్నదాత

ఏలూరు జిల్లా ముదినేపల్లి::::



ముదినేపల్లి మండలంలోని పెదపాలపర్రులో అర్.%ఌ% బి.రహదారుల విస్తీర్ణములో భాగంగా రోడ్డు విస్థిర్ణాన్ని రిటైనింగ్ వాల్ నిర్మించి విస్తీర్ణపు పనులు చేయవలసినదిగా గ్రామ నాయకులు,రైతులు, నేషనల్ హైవై ఆధారిటీ అధికారులను కొరగా, స్పందించకుండా రోడ్ విస్తీర్ణపు పనులు చేస్తున్న దరిమిలా నియోజక వర్గ ఏం.ఎల్.ఏ.కామినేని శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లి వ్యవసాయంనకు,రైతులకు, ఆటంకం కలుగకుండా ఇబ్బందులు పడకుండా మెయిన్ కాలువ ద్వారా పొలాలకు నీటి సరఫరా చేసేందుకు తొలుత రిటైనింగ్ వాల్ నిర్మించి రోడ్ విస్తీర్ణ పనులు ప్రారంభించ వలసినదిగా అర్ %ఌ% బి. అధికారులుకి చెప్పారని, అర్.%ఌ%బి.అధికారులు కాలువ మరామత్తులు చేయక పోవుటచే గత 20రొజులుగా కురుస్తున్న వర్షాలకు పొలాలు నీట మునిగి కాలువల ద్వారా నీరు బయటకు వెళ్లకుండా చెరువులని తలపిస్తూ వరి పైరు నీటిలో ఉండి కుళ్ళిపోతోందని రైతులు జూన్ నెలలో పైరుకోసం ఎద విత్తనాలు జల్లామని, జులై నెలలో వానలకి ఏద పైరు పోయిందని, మరళా కొత్తగా నారు కొని ఉడ్చిన పైరు ఈ ఏడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షాభావ ప్రభావానికి పొలాలు నీట మునగగా పొలాల లోని నీటిని కాల్వల ద్వారా మల్లించటానికి అర్.%ఌ% బి.వారి నిర్లక్ష్యంచేత మేజర్ కాల్వ పూడుకు పోవుట చేత 1500 ఎకరాలు పైరుమడులు కుళ్ళిపోయి, నష్టం వాటిల్లుతుందని చల్లగుళ్ల వెంకట రమణ ఆవేదనని మీడియా ద్వారా పంచుకొని త్వరితగతిన రైతులకి న్యాయం జరిగేలా అధికారులు ,అర్ %ఌ% బి, వారు చర్యలు చేపట్టాలని కోరారు, ఈ కార్యక్రమం లో గ్రామరైతులు పల్లపోతు సత్తిరాజులు,కళ్యాణపు విష్ణువర్ధన్ రావు,గన్నమనేని శేషయ్య, కౌలు రైతులు పాల్గొన్నారు

# అధికార యంత్రాంగం అప్రమత్తంగా పని చేయాలి

## నియోజకవర్గ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

అవనిగడ్డ : ఆగస్టు :19:ఎల్లో సింగం న్యూస్

అవనిగడ్డ: భారీ వరద నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా పని చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచించారు. మంగళవారం అవనిగడ్డ గ్రామ పంచాయతీ కార్యాలయంలోని నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయంలో నియోజకవర్గ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ కృష్ణానది వరద, ఇటీవల చేపట్టిన ముంపు నివారణ చర్యలను సమీక్షించారు. రానున్న వరద నేపథ్యంలో ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ముందస్తు చర్యలను అధికారులు వివరించారు. ఏటిమొగ, గుల్లలమోద, కొత్తపాలెం, విశ్వనాధపల్లి, పిట్టల్లంక, గుల్లలమోద, కొత్తపాలెం, విశ్వనాధపల్లి, పిట్టల్లంక, లింగన్నకోడు, కోడూరు, ఉల్లిపాలెం, ఉత్తర చిరువోలులంక, అయోధ్య ఔట్ ఫాల్ స్లూయిజుల వద్ద వరద సమయంలో సముద్రంలో నుంచి వరద నీరు డ్రైనేజీల ద్వారా ఎగువకు రాకుండా అడ్డు వేసేందుకు ఇసుక బస్తాలు సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. ఇటీవల వర్షాలకు 35 చోట్ల పంట కాలువల గట్లు దెబ్బతినగా మరమ్మత్తులకు అంచనాలు రూపొందించినట్లు తెలిపారు. ఇటీవలి వర్షాలకు దెబ్బతిన్న ఆర్.అండ్.బీ, పంచాయతీరాజ్, పంచాయతీరాజ్ ప్రాజెక్టుల రోడ్ల మరమ్మత్తులకు అంచనాలు రూపొందించాలని ఎమ్మెల్యే సూచించారు. వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులతో పంట నష్టంపై చర్చించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, ఇరిగేషన్, డ్రైనేజీ,



ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖల డీఈఈలు బీబీఎస్ గణపతి, జే.బాబూ నాయక్, ఎం.రమేష్, పగడాల సురేష్ బాబు, ఏడీఏలు జయప్రద, శ్యామల, ఏఈఈలు, హెచ్ఓలు, ఏఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదకరమైన గుంతలకు తక్షణమే మరమ్మతులు

## జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్




పార్వతీపురం, ఎల్లో సింగం ప్రతినిధి:

ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదకరమైన గుంతలను గుర్తించి నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆగస్టు 20 నాటికి నివేదిక అందిస్తే, వాటిపై తక్షణ చర్యలకు ఆదేశాలు జారీచేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో పలు అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదకర గుంతలను తాత్కాలికంగా పూడ్చేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకు అవసరమైన అనుమతులను తక్షణమే మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. జన్ ఔషదీ కేంద్రాలను (జనరిక్) జిల్లాలో ఏర్పాటు చేసేందుకు ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలు లేదా దుకాణాలను గుర్తించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇటువంటి కేంద్రాల వలన తక్కువ ధరకే నాణ్యమైన మందులు కొనుగోలు చేసుకునే సౌలభ్యం ప్రజలకు కలుగుతుందని వివరించారు. కావున దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ప్రతీ శాఖకు సంబంధించిన కీ పెర్ఫార్మన్స్ ఇండికేటర్స్ ( కేపీఐ ) ఆన్ లైన్ నందు నమోదు చేయాలని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు.ఇందుకోసం ప్రతీ శాఖాధికారి లాగిన్, పాస్ వర్డ్ లను తీసుకోవాలని, ఆ లాగిన్ నందు ఆయా శాఖలకు చెందిన మాసిక, త్రైమాసిక, వార్షిక లక్ష్యాలు మరియు ప్రగతిని వారంలోగా నమోదు చేయాలని అన్నారు. నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని, నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని తేల్చిచెప్పారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, ఎస్డీసీ ఎస్.దిలీప్ చక్రవర్తి, డ్వామా, డిఆర్డిఏ, ఐసీడిఎస్ పీడీలు కె.రామచంద్రరావు, ఎం.సుధారాణి, టి.కనకదుర్గ, జిల్లా పంచాయతీ అధికారి టి.కొండలరావు, జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్ పాల్, జిల్లా ఉద్యానవన అధికారి వై.క్రాంతి కుమార్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖాధికారి వై.నాగేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.ఎస్.భాస్కరరావు, సీపీఓ ఎస్.ఎస్.ఆర్.కె.పట్నాయక్, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంచార అర్ధ సంచార విముక్త జాతిలో విముక్తి దినోత్సవం



తిరుపతి ఆగస్టు 19/ఎల్లో సింగం

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సంచార అర్ధ సంచార విముక్త జాతిల విముక్తి దినోత్సవం ఈనెల 30వ తేదీ శనివారం విజయవాడలో జరిగే స్ఫూర్తి కార్యక్రమానికి తిరుపతి జిల్లాలో ఉన్న సంచార అర్ధ సంచార ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని ఈరోజు తిరుపతి జిల్లా కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ సామంచి శ్రీనివాస్ మరియు ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గోపి ఆచారి ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ బి డి బాలాజీ, జిల్లా కార్యదర్శి డా.నరేష్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శులు జె జయరాము, నేడం మునేయ్య, ఓబీసీ మోర్చా రాష్ట్ర బిసి హాస్టల్ కో కన్వీనర్ ప్రేమ్ కుమార్ మరియు సంచార జాతుల నాయకులు వేలుమురుగన్, దీపక్ కుమార్, సుమన్, రాజకుమార్, కురుపు స్వామి, వెంకటేష్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొమరాడ మండలంలో పర్యటించిన సబ్ కలెక్టర్

పార్వతీపురం, ఎల్లో సింగం ప్రతినిధి:





పార్వతీపురం సబ్ కలెక్టర్ డాక్టర్ ఆర్ వైశాలి కొమరాడ మండలంలో మంగళవారం విస్తృతంగా పర్యటించారు. మాదలంగి దగ్గర్లో గల గుమ్మిడి గెడ్డను పరిశీలించారు. గుమ్మిడిగెడ్డ మీదుగా నీటి ప్రవాహంను పరిశీలించారు. ప్రజలు ఎవరు నీటి ప్రవాహం గుండా దాటకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. గుమ్మిడిగెడ్డకు ఇరు వైపులా ఎవరు దాటకుండా తాడును ఏర్పాటు చేశామని స్థానిక అధికారులు తెలిపారు. వర్షాలు తద్వారా వస్తున్న వరదలకు ఏ ఒక్కరు కూడా గురి కాకుండా పూర్తి అప్రమత్తంగా ఉండాలని, గ్రామ, మండల స్థాయి అధికారులను ఆమె ఆదేశించారు. అనంతరం కొమరాడ మండల రెవెన్యూ కార్యాలయాన్ని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, ఎరువుల విక్రయ కేంద్రాలను పరిశీలించారు. అందుబాటులో ఉన్న రికార్డులను తనిఖీ చేశారు. వైద్య సేవలు చక్కగా అందించాలని ఆమె ఆదేశించారు. వర్షాకాలంలో వైద్య సిబ్బంది అందరూ పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి పరిస్థితుల్లోనైనా వైద్య సేవలను అందించుటకు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. ఎరువుల పరిస్థితిని సమీక్షిస్తూ రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నిర్దేశిత ధరల కంటే ఎక్కువ మేరకు విక్రయిస్తే చర్యలు చేపడతామని హెచ్చరించారు రికార్డులు విధిగా నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కైకలూరు లో " అంతర్జాతీయ ఫోటో గ్రాఫర్ దినోత్సవం "

కైకలూరు మండలం



కైకలూరు లో " అంతర్జాతీయ ఫోటో గ్రాఫర్ దినోత్సవం " సందర్భంగా ఫోటో గ్రఫీ సృష్టికర్త " లూయిస్ జాక్వేస్ మండే డాగూరే " గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఫోటో గ్రఫీ మిత్రులకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు కె.కె.బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,మైనారిటీ నాయకులు యమ్.డి.ఉస్మాన్,పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి రసూల్ ఖాన్,హబీబ్,సీనియర్ ఫోటో గ్రాఫర్ ఆచారి,పులవర్తి సాగర్ బాబు,గౌరవ అధ్యక్షులు సుమంత్,నియోజకవర్గ ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు దుర్గం శ్రీనివాస్, కార్యదర్శి సుకుమార్, కార్యనిర్వహణ కార్యదర్శి వాసిపల్లి సతీష్ ఖన్నా, కోశాధికారి రామకృష్ణ, మోదుగుమూడి సతీష్, బాలాజీ,ఓగిరాల మోజేష్ మరియు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం నియోజకవర్గ ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గా ఎన్నికైన దుర్గం శ్రీనివాస్ కి సన్మానం చేశారు.

# ఐక్యత ఆర్థిక స్వావలంబనను సాధించాలి

**- రాజ్యాధికారం వైపు అడుగులేయాలి**

**- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**

**- జాతీయ బిసి సంక్షేమ సంఘం నిర్వహించిన సెమినార్ కు సంఘీభావం**

**- టిడిపికి బీసీలే వెన్నుముక అన్నచిత్తూరు పార్లమెంటు సభ్యులు**

చిత్తూరు (ఢిల్లీ) ఆగస్టు 19/ఎల్లో సింగం

ఐక్యత.ఆర్థిక స్వావలంబన సాధించినప్పుడే రాజ్యాధికారం వైపు అడుగులేయగలమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అభిప్రాయపడ్డారు.ఢిల్లీ, తెలంగాణ భవన్లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నిర్వహించిన సెమినార్కు చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు,సహచర ఎంపీలతో కలిసి సోమవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అధిక శాతం బీసీలున్నారని గుర్తు చేశారు. అయితే బీసీ, ఎస్సీ, ఎస్టీల మధ్య లోపించిన అనైక్యత వల్లే ఇప్పటివరకు రాజ్యాధికారం వైపు అడుగులు వేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి తోడు ఆర్థికంగా వెనుకబాటుకు గురవడం కూడా ప్రధాన కారణం అన్నారు. ఈ నేపథ్యంలో వెనుకబడిన వర్గాలలో నెలకొన్న సమస్యలను సానుకూలంగా పరిష్కరించుకొని. ఐక్యతను, ఆర్థిక స్వావలంబనను సాధించడం పై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు అప్పుడే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకనుగుణంగా బీసీ, ఎస్సీ, ఎస్టీలు రాజ్యాధికారం వైపు అడుగులేయగలరని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలియజేశారు. అదే అంబేద్కర్ కు మనమిచ్చే ఘన నివాళి అన్నారు.ఇకపోతే బీసీలే తెలుగుదేశం పార్టీకి వెన్నుముక అని చెప్పిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు నుంచి ప్రస్తుతం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వరకు అన్ని సామాజిక వర్గాలను ఆదరించి సమ న్యాయం చేశారని.., అదే తెలుగుదేశం పార్టీకి ఉన్న చిత్తశుద్ధి అన్నారు.కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య , ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)రాజ్య సభ్యులు బీదా మస్తాన్ రావు,రాజ్య సభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ, జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.నాగేశ్వరావు యాదవ్, ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ యలగాల నూకానమ్మ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్,టిబి ముక్త్ భారత్ లపై శిక్షణ

### డిఎంహెచ్ఓ డాక్టర్ భాస్కరరావు

పార్వతీపురం, ఎల్లో సింగం ప్రతినిధి:

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు చేరువయ్యే దిశగా శిక్షణను సద్వినియోగం చేయాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు స్పష్టం చేశారు. వైద్యాధికారులు,ఫార్మసిస్టు, ల్యాబ్ టెక్నీషియన్లకు ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్,టిబి ముక్త్ భారత్ లపై జిల్లా కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.పవర్ ప్రజంటేషన్ ద్వారా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్,అధికారులు శిక్షణా అంశాలను వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ (%ూదీణవీ%)లో బాగంగా ప్రతీ ఒక్కరికీ అభా(%ూదీనాూ%) గుర్తింపు ఉండాలని తద్వారా ఆరోగ్య తనిఖీల కొరకు ఆసుపత్రికి వచ్చే ప్రతీ ఒక్కరికీ వారి ఆధార్ లేదా మొబైల్ నంబర్ తో అభా గుర్తింపు నంబర్ జెనరేట్ చేయాలన్నారు. ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులో అభా నంబర్ తో వారి ఆరోగ్య వివరాలను నమోదు చేయాలన్నారు.ఇలా ఏ ప్రాంతంలో నైనా వారు ఆసుపత్రులకు వెళ్ళిన వివరాలు ఈహెచ్ఆర్ లో పొందు పరచబడతాయన్నారు. అనంతరం మాట్లాడుతూ టిబి ముక్త్ భారత్ లో బాగంగా క్షయ మరణాలు లేకుండా చూడాలని ఇందుకోసం లక్షణాలున్న వారి సత్వరమే గుర్తించి నిర్ధారించడం,వల్నరబుల్ వ్యక్తులందరికీ స్క్రీనింగ్




జరపడం,టిబి నిర్ధారణ పిదప నిర్దేశించిన కాలం వరకు షెడ్యూల్ ప్రకారం మందులు వేసుకోవడం పర్యవేక్షణ అత్యంత ముఖ్యమని తెలిపారు. క్షేత్ర స్థాయిలోనే క్షయ నిర్ధారణ మరింత సులభతరం చేయుటకు మొబైల్ ఎక్స్ రే యూనిట్ ద్వారా సేవలందించడం జరుగుతుందన్నారు. వైద్యాధికారులు,వైద్య సిబ్బంది ఎప్పటికపుడు శిక్షణా అంశాలను పున:శ్చరణ చేసుకుంటూ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏబిడిఎం ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జె. కోటిరెడ్డి,డిఐఓ డా.విజయమోహన్,జిల్లా ప్రోగ్రాం అధికారులు డా. టి. జగన్మోహనరావు,డా రఘు కుమార్,డా.ఎం వినోద్ కుమార్,డా కౌశిక్ , డెమో సన్యాసిరావు, ఐటి సిబ్బంది జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## పలుపత్ర ఉండగా రసాయనాలు దండుగ...

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి..





బొబ్బిలి మండలం పాతబొబ్బిలి లో మండల వ్యవసాయ శాఖ అధికారి శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో విజయనగరం జిల్లా అడిషనల్ డీపీఎం స్వామి నాయుడు సమక్షంలో 400 లీటర్ల పలుపత్ర ద్రావణం తయారు చేసారు. ఈ పలుపత్ర ద్రావణానికి 10 రకాల ఆకులు వాడిన పువ్వులు కలబంద తులసి ఇవన్నీ కలిపి పది లీటర్ల గోమూత్రం వేసి ఐదు రోజులు మురగనిచ్చిన తర్వాత వడగట్టి స్ప్రే చేసినట్లయితే పోషక లోపాలు పురుగులు తెగులు నివారణ చేస్తాయని ప్రకృతి వ్యవసాయ ప్రతినిధి ఉరిటి శంకర్రావు తెలియజేశారు.ఈ సమావేశంలో వి ఏ ఏ తనుజ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల భూమికి పోషక విలువలే కాకుండా మంచి ఆరోగ్యకరమైన ఆహారం తింటామని భవిష్యత్తు పిల్లలకు కూడా ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు.అనంతరం విజయనగరం జిల్లా మార్కెటింగ్ రమేష్ మాట్లాడుతూ ఒక్కొక్క ఆకు వల్ల ఒక్కొక్క రకమైన పోషక విలువల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ శ్రీను, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు మహిళ రైతులు గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు..

## సేవే మాలక్ష్యం సేవే మా గమ్యం సేవే మా మార్గం

భద్రాద్రి కొత్తగూడెం ఎల్లో సింగం ప్రతినిధి:

ఒక నోరులేని మూగ జీవి (ఎద్దు )సెప్టెక్ ట్యాంకులో పడి ఎటు మేసల లేక ఊపిరాడక నరకయాతన అనుభవిస్తుంది శ్వాస తీసుకోవడానికి కూడా ఇబ్బంది పడుతున్న తరుణంలో అక్కడున్నటువంటి కార్పెంటర్ మంద నాగేశ్వరావు గారు మరియు నమస్తే తెలంగాణ పత్రిక పాత్రికేయులు ఎండి షబ్బీర్ మాకు సమాచారం ఇవ్వడంతో మదర్ తెరిసా సేవా సంస్థ సభ్యులమైన మేము డి శ్రీనివాసు సిహెచ్ రాములు వెంటనే స్పందించి కొంతమంది స్థానికుల సహాయంతో సెప్టెట్ ట్యాంక్ లో పడినటువంటి ఆ ఎద్దును అందరం కలిసి అతి కష్టం మీద పైకి లాగి దాని ప్రాణాలు కాపాడడం జరిగింది ఈ కార్యక్రమంలో మాకు సహకరించిన వారు మంద నాగేశ్వరరావు వారి కుమారులు ఇరువురు పెనగడప సుధాకర్ కాంట్రాక్టర్ పెనగడప శ్రీనివాస్ కాంట్రాక్టు కార్మికుడు వారికి మదర్ తెరిసా సేవా సంస్థ తరఫున ధన్యవాదములు ఇలాంటి మంచి పని మా చేత చేయించిన భగవంతునికి ఎల్లవేళలా రుణపడి ఉంటాము ఇలాంటి సమాచారంలు ఎవరి కంటనైనా పడినట్లయితే దయచేసి మాకు సమాచారం ఇవ్వండి



## అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కాలేజ్ నందు. భద్రాద్రి జిల్లా గ్రంధాలయ చైర్మన్గా ఎన్నికైన పసుపులేటి వీరబాబు ఘన సన్మానం



భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 19 ఎల్లో సింగం ప్రతినిధి :

కాలేజీ యజమాన్యం రమేష్ గారు మరియు సైదయ్య గారు మరియు శ్రీకాంత్ గారు మాట్లాడుతూ వీరబాబు గారికి రావడం నిజంగా చాలా సంతోషంగా ఉందని. వీరబాబు గారు చాలా కష్టపడి పైకి వచ్చాడని అలాగే మా ఆశీస్సులు ఎప్పుడూ కూడా వీరబాబు గారికి ఉంటాయని ఇంతటి అవకాశాన్నిచ్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారికి మరియు మాజీ కేంద్ర మంత్రివర్యులు రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి గారికి ధన్యవాదాలు తెలియజేశారు.

## మండల ఉత్తమ సబ్ ఇన్స్పెక్టర్గా ప్రశంస పత్రాన్ని అందుకున్న ఎస్సై దుర్గా మహేశ్వరరావు

చందర్లపాడు ఎల్లో సింగం

79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా, ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ అడ్మిన్ డీసీపీ సరిత చేతుల మీదగా మెరిటోరియస్ సర్టిఫికెట్ అందుకున్న చందర్లపాడు ఎస్సై ఎమ్. దుర్గా మహేశ్వరరావు.ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా, ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ అడ్మిన్ డీసీపీ సరిత చేతుల మీదగా మెరిటోరియస్ సర్టిఫికెట్ అందుకున్న చందర్లపాడు ఎస్సై ఎమ్. దుర్గా మహేశ్వరరావు.



YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in